



# విజయభాను





విశాఖపట్నం, శుక్రవారం 04-05-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 227 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## తెలుగు రాష్ట్రాల్లో

# అకాల వర్షం.. తీవ్ర నష్టం



### లోతట్టు ప్రాంతాలు జలమయం.. ఈదురుగాలులు.. కూలిన చెట్లు..
### హైదరాబాద్‌లో తీవ్ర నష్టం.. ఆంధ్రాలో పడనున్న పిడుగులు

వరంగల్‌: ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా అకాల వర్షం కురిసింది. వరంగల్, హన్మకొండ, ఖాజీపేటలో ఈదురుగాలులతో కూడిన వర్షాలకు జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వరంగల్ రైల్వేస్టేషన్‌లో గాలికి ప్లాట్‌ఫాం రేకులు ఎగిరిపడ్డాయి. ఎంజీఎం ఆస్పత్రిలో విద్యుత్ సరఫరా నిలిచిపోయి రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో మొక్కజొన్న తడిసిపోవడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

**తడిసిన ధాన్యం..**

నర్సంపేట, ములుగు ప్రధాన రహదారిపై పలు ప్రాంతాల్లో చెట్లు విరిగిపడ్డాయి. పరకాలలో వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం, మొక్కజొన్న తడిసిపోయింది. జనగామ జిల్లాలోని నర్మెట్ట, తరిగొప్పుల, తరువాయి 2లో



## రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఇసుక తుఫాను

- 79మంది మృతి
- 48గంటలు హై అలర్ట్
- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు..
- ధ్వంసమైన ఇళ్లు
- బాధిత కుటుంబాలకు 4లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా

జైపూర్, లక్నో: రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఇసుక తుఫాను, భారీ వర్షం బీభత్సం సృష్టించాయి. భారీ వర్షానికి తోడు ఇసుక తుఫాను తోడవడంతో భారీగా నష్టం వాటిల్లింది. ఈ రెండు రాష్ట్రాలకు చెందిన దాదాపు 79మంది మృత్యువాత పడ్డారు. ఈ 79మందిలో 32మంది రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వారు కాగా, 47మంది ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కావడం గమనార్హం. ప్రకృతి విలయ తాండవం వల్ల మరో 100 మందికి పైగా గాయపడ్డారు. 48గంటల్లో తుఫాను కారణంగా రేగిన భయోత్పాతం అంతాఇంతా కాదు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 48గంటలు హై అలర్ట్ ప్రకటించింది. తమకందిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటివరకూ 47మంది చనిపోయారని, 38మంది గాయపడ్డారని విపత్తుల శాఖ కమిషనర్ సంజయ్ కుమార్ తెలిపారు. బిజ్నూర్, బరేలీ, షహరన్‌పూర్, పిలిబిత్, ఫిరోజాబాద్, చిత్రకూట్, ముజఫర్‌నగర్, రాయ్‌బరేలీ, ఉన్నవ్ ప్రాంతాల్లో ఈ తుఫాను వల్ల నష్టం వాటిల్లినట్లు ఆయన చెప్పారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. కరెంట్ స్థంభాలు నేలకొరిగాయి. చాలా ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఆగ్రా ప్రాంతంలో ఎక్కువ నష్టం జరిగినట్లు తెలిసింది. ఈ ప్రకృతి విపత్తుపై రాజస్థాన్ ప్రభుత్వం కూడా స్పందించింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వసుంధర రాజె తుఫాను వల్ల మృత్యువాతపడ్డ బాధిత కుటుంబాలకు 4లక్షల రూపాయల తరువాయి 2లో

## కాంగ్రెస్ ఆఖరి కోట కూడా కూలుతుంది

- కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటక ప్రజలను దోచుకంది - దళితులు, పేదలకు వ్యతిరేకంగా మారిన కాంగ్రెస్
- కర్ణాటక నీటి సమస్యను ఏడాదిలోగా తీర్చవచ్చు



### నిప్పులు చెరిగిన మోదీ

బళ్లారి : కర్ణాటక ఎన్నికల ప్రచారంలో భాగంగా బళ్లారి బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలోని సిద్ధరామయ్య ప్రభుత్వం నిద్రావస్థలో ఉందని మోదీ విమర్శించారు. కేంద్రం ఇచ్చి నిధులను ఖర్చు చేయడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆఖరి కోట అయిన కర్ణాటక కూడా హస్తం చేజారుతుందని ప్రధాని జోస్యం చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు పొరుగున ఉన్న, తెలుగు సంతతి ఎక్కువగా ఉండే బళ్లారి వేదికగా మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటక ప్రజలను దోచుకుందన్న మోదీ.. బళ్లారి ప్రజలు ఓటు హక్కు తరువాయి 2లో

## ఏపీ ఎడ్‌సెట్ - 2018
## ఫలితాలు విడుదల!

అమరావతి : ఏపీ ఎడ్‌సెట్-2018 ఫలితాలు విడుదలయ్యాయి. గురువారం (మే 3) సచివాలయంలో మంత్రి గంటా శ్రీనివాసరావు ఫలితాలను విడుదల చేశారు. ఫలితాల్లో మొత్తం 96.75 ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది (97.74) ఉత్తీర్ణత శాతంతో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం తగ్గింది. ఈ ఫలితాల ఆధారంగా రాష్ట్రంలోని 462 బీఈడీ కాలేజీల్లో 39,010 సీట్లను భర్తీ చేయనున్నారు. జూన్ చివరి వారంలో ప్రవేశ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఏప్రిల్ 19న జరిగిన ఎడ్‌సెట్ పరీక్షకు మొత్తం 7,679 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా 7,430 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎడ్‌సెట్ పరీక్ష కోసం మొత్తం 26 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. వేంకటేశ్వర యూనివర్సిటీ పరీక్షల నిర్వహణ బాధ్యతను చేపట్టింది.

## కీచకులను కఠినంగా శిక్షించాలి



అమరావతి: గుంటూరు జిల్లా దాచేపల్లిలో తొమ్మిదేళ్ల బాలికపై ఓ వృద్ధుడు అత్యాచారానికి పాల్పడిన ఘటన తెలుగు రాష్ట్రాల్లో దుమారం రేపుతోంది. దీనిపై ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

ఈ ఘటనపై తాజాగా సినీ నటుడు, జనసేనాని పవన్ కల్యాణ్ ట్విటర్ ద్వారా స్పందించారు. కథువా నుంచి కన్యాకుమారి దాకా జరుగుతున్న అత్యాచార ఘటనల గురించి విన్నప్పుడల్లా నాతో పాటు సమాజం కూడా తీవ్ర వేదనకి గురవుతోంది. గురువారం దాచేపల్లి సంఘటన కూడా మనసును కలచి వేసింది. నిస్సహాయతకు గురిచేసింది. ఇలాంటి పరిస్థితిలో పోలీసు యంత్రాంగం, ప్రభుత్వం అన్యాయానికి గురైన ఆ బిడ్డకు, కుటుంబానికి అండగా నిలబడాలని తరువాయి 2లో

## నరేంద్ర మోదీని విమర్శించను
### రాహుల్ గాంధీ



బెంగళూరు : కర్ణాటక శాసనసభ ఎన్నికల ప్రచారం రసవత్తరంగా సాగుతోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, బీజేపీ నేత, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సుడిగాలి పర్యటనలతో ఓటర్లను ఆకర్షించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. రాహుల్ గాంధీ గురువారం ఔరాద్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ ప్రధాన మంత్రి అంటే దేశాధినేత అని, అందువల్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై తాను వ్యక్తిగత విమర్శలు చేయబోనని చెప్పారు. కానీ మోదీ మాత్రం కర్ణాటకలో మాట్లాడిన ప్రతిసారీ తనపై వ్యక్తిగతంగా దాడి చేస్తున్నారని ఆరోపించారు. తాను ఆ విధంగా వ్యక్తిగత విమర్శలు చేయనన్నారు. తాను దేశానికి ప్రధానమంత్రినని, బీజేపీకి కాదని మోదీ గుర్తుంచుకోవాలని హితవు పలికారు. మోదీ ఎప్పుడు మాట్లాడినా యువతకు ఉపాధి, అవినీతి తరువాయి 2లో

## అమాయకురాలిపై లైంగిక దాడి అన్యాయం

### నిందితుడుని కఠినంగా శిక్షించాలి
### చంద్రబాబు ప్రభుత్వం బాధ్యత వహించాలి



మచిలీపట్నం: ఏపీలో సంచలనం రేపుతున్న దాచేపల్లి ఘటనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ట్విటర్‌లో స్పందించారు. గుంటూరు జిల్లా దాచేపల్లిలో అభంశుభం తెలియని 9 ఏళ్ల బాలికపై లైంగిక దాడి జరగడం దారుణం అన్నారు. ఏపీలో గత కొంతకాలం నుంచి అత్యాచార ఘటనలు పెరుగుతున్నాయంటూ వైఎస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనల్లో దోషులు ఎక్కువ మంది టీడీపీకి చెందిన వారే ఉన్నారని ట్వీట్‌లో పేర్కొన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోని కారణంగా ఇలాంటి దారుణాలు ఏపీలో అధికంగా జరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు. అత్యాచార కేసుల్లో తగిన చర్యలు తీసుకోకపోవడంతో ఇటువంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని, దీనికి సీఎం చంద్రబాబు నాయుడు బాధ్యుడు కాదా అంటూ వైఎస్ జగన్ తన ట్వీట్ ద్వారా ప్రశ్నించారు. కాగా, మైనర్ బాలికపై అత్యాచార ఘటనతో దాచేపల్లి అట్టుడుకిపోతోంది. ఇంటి ముందు ఆడుకుంటున్న బాలికకు చాక్లెట్లు కొనిస్తానని మాయమాటలు చెప్పి తీసుకెళ్లి సుబ్బయ్య అనే నిందితుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. తల్లిదండ్రులకు చెప్తే చంపేస్తానంటూ బాలికను ఆ మృగాడు తరువాయి 2లో




## దాచేపల్లి ఘటనపై సీఎం ఆగ్రహం



- కోన శశిధర్ పరామర్శ
- నిందితుడిని పట్టిచ్చిన వారికి నగదు బహుమతి
- ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి : గుంటూరు జిల్లా దాచేపల్లిలో తొమ్మిదేళ్ల బాలికపై ఓ వృద్ధుడు అత్యాచారానికి పాల్పడిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. అరాచకాలకు పాల్పడేవారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పరారీలో ఉన్న నిందితుడిని పట్టిచ్చినవారికి నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు. వెంటనే దాచేపల్లికి వెళ్లాలని జిల్లా మంత్రులు, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌ను ఆదేశించారు. బాధిత కుటుంబానికి అండగా ఉండాలని సూచించారు.

మరోవైపు నిందితుడిని అరెస్టు చేయాలని స్థానికులు ఆందోళనకు దిగారు. బుధవారం అర్ధరాత్రి తరువాయి 2లో

# 'మోదీ అసంబద్ధ విధానాలతో ప్రజలకు కష్టాలు'

సిరుగుప్ప : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అసంబద్ధ విధానాలతో దేశ ప్రజలు నాలుగేళ్లుగా కష్టాలు అనుభవిస్తున్నారని ఆంధ్రకు చెందిన కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. సిరుగుప్పలో కాంగ్రెస్ అభ్యర్థి బి.మురళీక ృష్ణకు మద్దతుగా తెలుగువారి ఇళ్లకు వెళ్ళి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నర్రా కోటేశ్వర రావు ఇంటి వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పెద్దనోట్ల రద్దు, నగదు బదిలీ, జీఎస్‌టీ విధానాలతో అనేక అవస్థలు పడుతున్నారు. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బు అవసరానికి వాడుకునే పరిస్థితి లేకుండాపోయింది. బ్యాంకుల నుంచి నగదు లభించక ఇబ్బందులకు గురవుతున్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక ఆర్థికంగా కష్టాల్లో ఉన్నారు. వీరిని ఆదుకు నేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు తీసుకోవడం లేదని విమర్శించారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సహకార రుణాలు రద్దు చేసి ఆదుకున్నారు. బడుగుబలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు, ఎన్నికల వాగ్దానాలను అమలుపర్చారు. రాయలసీమతోపాటు ఆంధ్రలోని ప్రజలు బళ్లారి, రాయచూరు, కొప్పళ పరిధిలో వ్యవసాయం, వ్యాపారం చేసుకుంటూ స్థానికంగా మమేక మయ్యారు. తుంగభద్ర కాల్వల ఆధునికీకరణ ద్వారా రైతుల కష్టాలు తీరుతాయి. తాము అధికారంలో ఉండగా ఆ దిశలో క ృషి చేశామని సూర్యప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. నరేంద్ర మోదీ ఆంధ్రకు ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోసం చేశారు. తెలుగు వారు ఆయనను నమ్మే పరిస్థితిలో లేరు. ఇక్కడి తెలుగు వారంతా కాంగ్రెస్ అభ్యర్థి మురళీక ృష్ణకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బళ్లారి జిల్లాలో అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రచారం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట మాజీ శాసనసభ్యుడు టి.ఎం.చంద్రశేఖరయ్యస్వామి, బీరళ్లి రామిరెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలి

- అదనపు కలెక్టర్ బినోదిని పండా - రాయగడలో రైతు సదస్సు



రాయగడ : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు అభివృద్ధి సాధించాలని అదనపు కలెక్టర్ బినోదినిపండా పిలుపునిచ్చారు. కృష్ణచంద్ర నగర్‌భవన్ (టౌన్ హాల్)లో జిల్లా వ్యవసాయశాఖ ఏర్పాటు చేసిన సమితిస్థాయి రైతు సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఉప సంచాలకుడు రబీంద్రనాథ్‌కుంటియా అధ్య క్షతన జరిగిన ఈ సదస్సులో బినోదిని మాట్లా డుతూ 2022 నాటికి రైతన్నల ఆదాయం రెట్టింపు అయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు ప్రవేశ పెట్టా యన్నారు. రైతులు పంట మార్పిడి విధానం అల వాటు చేసుకోవాలని, మెట్టభూముల్లో పండ్ల తోటలు, వాణిజ్యపంటలు పండించాలని సూచించారు. కేవలం వరి సాగే కాకుండా చేపల పెంపకం, గొర్రెలు, కోళ్ల పెంప కంతో పాటు పశు వుల పెంపకం చేపట్టి పాల ఉత్పత్తి ద్వారా నిత్యం ఆదాయం పొంద వచ్చని సూచించారు. కార్యక్రమంలో రాయగడ సమితి అధ్యక్షుడు పెద్దింటి రాములు, జడ్పీ సభ్యుడు పట్నాన గౌరీశంకర్ అతిథులుగా పాల్గొని ప్రసం గించారు. ఇందులో జిల్లా ఉద్యానశాఖ ఉప సంచాలకుడు ఆనంద్‌కుమార్ సాహు, జిల్లా పశువైద్యుడు చంపేశ్వర్‌బడత్యా, పత్తి శాఖ అధికారి కె.సూర్యారావు, వ్యవసాయ శాఖ అదనపు ఇంజినీర్ ప్రశాంతిసబర్, పేరి శ్రీని వాస్, ధర్మరాజు తదితరులు మాట్లాడుతూ అన్న దాతలకు పలు సూచనలు చేశారు.

రాయగడ సమితి పరిధి గ్రామాల నుంచి రైతులు, సర్పంచులు, జిల్లా స్థాయి, సమితి స్థాయి అధి కారులు పాల్గొన్నారు.

## వాయుసేన పరిపాలన భవనం
# పనులకు శ్రీకారం

బెంగళూరు : జాలహళ్లిలోని భారతీయ వాయుసేన విభాగంలో సుబ్రతో ముఖర్జీ అకడమిక్ బ్లాక్ నిర్మాణానికి ఎయిర్ ఛీఫ్ మార్షల్ బి.ఎస్.ధనోనా శంకుస్థాపన చేశారు. అనంతరం ఎయిర్‌ఫోర్స్ టెక్ని కల్ కళాశాలలో శిక్షణ పొందుతున్న అభ్యర్థుల నుంచి ఆయన గౌరవ వందనాన్ని స్వీకరించారు. భారతీయ వాయుసేనలో ఇంజనీర్లు కీలక పాత్రను పోషిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. యువ అధికారులు తమకు కావలసిన సదుపాయాల గురించి, ఉన్నతాధికారుల ద ృష్టికి ఎప్పటికప్పుడు తీసుకు రావాలని ఆయన సూచించారు. ఎయిర్‌ఫోర్స్ అధికారుల భార్యల సంఘం అధ్యక్షు రాలు కమల్‌ప్రీత్ ధనోనా, స్థానిక అధ్యక్షురాలు ఉషా మోహన్, కళాశాల అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళల హక్కులపై జాగృతి

బెంగళూరు: రాష్ట్రంలో అత్యధిక శాతం గ్రామీణ మహిళలకు ప్రభుత్వం అందించే పథకాలు, మహిళల కోసమే రూపొందించిన చట్టాలు, హక్కులపై అవగాహన లేదని కిత్తూరు రాణి చెన్నమ్మ మహిళా అభివ ృద్ధి పరిరక్షణ సంఘం పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడిన జిల్లాల్లో ప్రత్యేక బ ృందాల ద్వారా మహిళల హక్కులపై అవగాహన కల్పిస్తామని సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రాజకుమారి వెల్లడించారు. ఈ మేరకు ఆమె ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఆరోగ్యం, విద్య, ఉపాధి వంటి అంశాల్లో మహిళ లకు ప్రభుత్వం కల్పించే పథకాలపై అవగాహన లేదన్నారు. తమ సంఘం ద్వారా వీరిలో జాగృతి కల్పించే ఏర్పాటు చేశామన్నారు. దక్షిణ కన్నడ, కునిగల్, నెలమంగల, బెంగళూరు ఉత్తర దక్షిణ, మండ్య, రామనగర, మైసూరు, చామరాజనగర, కడూరు వంటి ప్రాంతాల్లో మహిళా సభ్యులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేసి వీరిని స్వయం ఉపాధి వైపు మళ్లిస్తామని ఆమె వివరించారు. సమావేశంలో సంఘం పథాధికారులు పాల్గొన్నారు.

## రోమియోలపై
# ప్రత్యేక దృష్టి

సిమిలిగుడ : సునాబెడ ప్రాంతంలో రోడ్డు రోమియోలపై ప్రత్యేక దృష్టి నిలిపి మహిళలకు రక్షణ కల్పిస్తామని సునాబెడ ఎస్‌డీపీఓ నరహరినాయక్ అన్నారు. సునాబెడ ఠాణాలో బుధవారం అమో పోలీసు సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సునాబెడలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఠాణా అధికారిణి సస్మితాపరిఢా మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యపై దృష్టిసారిస్తామని, వాహనాల పార్కింగ్ ఎక్కడ పడితే అక్కడ చేయవద్దని, అతివేగంగా వాహ నాలు నడపరాదని సూచించారు. సిమిలిగుడ ఠాణా అధికారి సంచిత్‌బెహెర మాట్లాడుతూ దీర్ఘకాలం ఎవరైనా ఇల్లు విడిచి బయ టకు వెళితే ఠాణాలో సమాచారం ఇస్తే, ఆ ఇంటికి భద్రత కల్పించి, చోరీలు జరగకుండా చూస్తామన్నారు. ఇంకా ఇన్‌స్పెక్టర్ సూర్య ప్రకాష్‌నాయక్, ఎ.పాత్ర్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ ప్రము ఖులు పాల్గొని పలు సమస్యలను పోలీసుల ద ృష్టికి తీసుకు వెళ్లారు.

## నకిలీ బంగారంతో బ్యాంకుకు
# రూ.కోటి మేరకు కుచ్చుటోపీ

ఉద్యోగి సహా ఇద్దరి కోసం గాలింపు

చెన్నై : తాకట్టుకు వచ్చే నగలను మదించాల్సిన బ్యాంకు అప్రైజరు అవినీతికి పాల్పడ్డారు. బోగస్ పేర్లతో నకిలీ బంగారాన్ని తాకట్టుకు తీసుకుని రూ. కోటి మేరకు బ్యాంకును మోసగించారు. ఈ వ్యవహారం బయట పడటంతో పోలీసులు దర్యాప్తు చేపట్టి పరారీలో ఉన్న అప్రైజరుతో పాటు మరొకరి కోసం గాలిస్తున్నారు. పోలీసుల కథనం ప్రకా రం..... తేని జిల్లాలోని మదురై రోడ్డులో ఉన్న కెనరా బ్యాంకు శాఖలో బంగారు ఆభరణాలు కుదువపెట్టిన పలువురు వాటిని తిరిగి పొందే సమయంలో ఆభరణాల బరువు తగ్గిందని ఆరోపించారు. దీని గురించి బ్యాంకు అధికారు లకు ఫిర్యాదు అందింది. రంగంలోకి దిగి వారు దర్యాప్తు చేపట్టారు. ఆ సమయంలో బ్యాంకు లాకర్లలో ఉన్న నగలు నకిలీవని కూడా తెలిసింది. దీంతో దిగ్భ్రాంతి చెందిన బ్యాంకు అధికారులు తేని జిల్లా ఎస్పీ భాస్కరన్‌కు ఫిర్యాదు చేశారు. జిల్లా క్రైమ్ బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేపట్టగా నగలు మదించే అప్రైజరు సెంథిల్, బ్యాంకులో పనిచేసే మరొకరు పరారీలో ఉన్నట్టు తెలిసింది. 2005లో అప్రైజరుగా చేరిన సెంథిల్ బ్యాంకులో తాకట్టుకు వచ్చే బంగారు ఆభరణాల మదింపు తారుమారు చేశారని, నకిలీ బంగారాన్ని వేరొకరి ద్వారా కుదువకు పెట్టించుకున్నారని తెలిసింది. ప్రాథమిక దర్యాప్తులో దాదాపు రూ.కోటి వరకు మోసం జరిగిందని గుర్తించారు. ఈ విలువ మరింత పెరిగే అవకాశముందని బ్యాంకు వర్గాల సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పరారీలో ఉన్న సెంథిల్, వినోద్ కోసం గాలిస్తున్నారు.

# పెరుగుతున్న ఎండలు


జిల్లాలో వడదెబ్బకు ముగ్గురి మృతి

బ్రహ్మపుర : గత రెండు రోజులుగా చల్లబడ్డ వాతావరణం బుధవారం వేడెక్కింది. ఉదయం 9 గంటల నుంచి నగరంలో ఎండ తీవ్రత పెరిగింది. మరోవైపు తీవ్ర ఎండల్లోనూ నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రైవేటు, ప్రభుత్వ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. గంజాం జిల్లాలో ఇంతవరకూ ముగ్గురు వడదెబ్బ బారిన పడి మృతిచెందారన్న సమాచారం వినిపిస్తోంది. కళ్లికోట ఠాణా పరిధిలోని భరసానువాపల్లికు చెందిన పాండవ గౌడ (45) అనే వ్యక్తి గత 21వ తేదీన ఇంటి నుంచి చెరువుకు స్నానానికి వెళుతూ మార్గమధ్యంలో మృతిచెందాడు. వడదెబ్బ కారణంగా కన్నుమూశాడని ఆయన కుటుంబ సభ్యులు ఆరోపించారు. గత 28వ తేదీన బ్రహ్మపురలోని గుసానినువాగాం ఠాణా పరిధిలో అంధపసర రోడ్డులోని ఓ కాంక్రీటు మిక్సర్ పరిశ్రమలో పనిచేస్తూ నకులదాస్ అనే వ్యక్తి మృతిచెందాడు. ఇదేరోజు గుసానినువాగాం ఠాణా పరిధిలోని మాచ్ఛాబొంధా వీధిలోని ఓ మురుగు కాల్వ పక్కన గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన సంగతి తెలిసిందే. వీరిద్దరూ వడదెబ్బకు మృతి చెందారన్న ఆరోపణలు వినిపిం చాయి. పాండవ గౌడ మృతిపై వైద్యాధికారి, రెవెన్యూ అధికారి సంయుక్త దర్యాప్తు నిర్వహించారని అదనపు జిల్లా వైద్యాధికారి (ప్రజారోగ్యం) కార్యాలయం అధికారులు చెప్పారు. బ్రహ్మపురలో మృతిచెందిన ఇద్దరి మరణాలపై సంయుక్త దర్యాప్తు నిర్వహించి, నివేదిక అందజేయాలని వైద్యులు, బ్రహ్మపుర తహసీల్దారును కోరామన్నారు. త్వరలోనే వీరి దర్యాప్తు జరుగుతుందని వారు పేర్కొన్నారు. ముగ్గురు మృతుల శవపరీక్ష నివేదికలూ ఇంకా అందలేదని, అవి అందిన తర్వాత వారి మృతికి సరైన కారణాలు తెలుస్తాయని వారు తెలిపారు. మరోవైపు ముదురుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ ఆరు బయట నిర్మాణం, ఇతర పనులు చేయ రాదని, అన్ని ఇంజినీరింగు సంస్థల అధికారులకు లేఖలు రాశామని వారు పేర్కొన్నారు.

# అర్హులకు పింఛన్ల పంపిణీ

కాశీనగర్ : సమితి సమావేశ భవనంలో అర్హులైన వికలాంగ, వృద్ధ, వితంతు పింఛన్లు పంపిణీ సమితి అధ్యక్షులు చిత్రి సింహాద్రి అధ్యక్షతన జరిగింది. హడ్డు భంగి పంచాయతీలో 40 మందికి, సిద్ధమణుగు పంచా యతీలో 43 మందికి పింఛన్లు అంద జేశారు. బిడీఓ సుధీర్ కుమార్ సింగ్‌తో పాటు సిద్ధ మణుగు సర్పంచి వై.వెంకట రావు, పి.బాబూరావు, అధి కారులు పాల్గొన్నారు.

# ఘనంగా 'ఆది వెలమ' సంఘ వార్షికోత్సవం



విల్లివాక్కం : ఆదివెలమ శ్రేయోభి వర్ధని సంఘ 24వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. పెరంబూరు సిరువళ్లూరు రోడ్డులోని ఓ ఫంక్షను హాలు దీనికి వేదికైంది. సంఘ అధ్యక్షుడు డాక్టర్ హనుమంతరావు సతీమణి రుక్మిణి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఉపాధ్యక్షుడు గిరిధర రావు స్వాగతం పలికారు. ప్రతిభ చాటిన విద్యార్థులను సత్కరించారు. సాంస్కృతిక, కీడా పోటీలలో గెలు పొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. హనుమంతరావు మాట్లాడుతూ.... సంఘ అభివృద్ధిని వివరించారు. సిల్వర్ జూబ్లీ కార్యదర్శి పీఎస్ ప్రసాదరావు సహకారం మరువలేదని పేర్కొన్నారు. ప్రసాదరావు దంపతులను సన్మానించారు. 'ఆది వెలమ భీష్మాచార్య' బిరుదు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సంఘ అభివ ృద్ధికి ఆయన రూ. 15 వేల చెక్కు అందజేశారు. అనంతరం కొత్త కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్య క్షుడిగా డాక్టర్ ఎం. హనుమంతరావు, కార్యదర్శిగా పీఎస్ ప్రసాదరావు, కోశాధికారిగా జయశ్రీ, సంయుక్త కార్యదర్శిగా ఎం.హరిక ృష్ణతోపాటు ముగ్గురిని ఉపాధ్యక్షులుగా, 10 మందిని కమిటీ సభ్యులుగా ఎంపి కయ్యారు. మహిళల కోలాటం రంజింప జేసింది. తపస్విని, లిపికా నృత్య ప్రదర్శన కనువిందు చ్టేసింది. కృష్ణప్రసాద్ ముత్యాల ముగ్గు స్కిట్, డాక్టర్ ఎం. చంద్రావళి ఏక పాత్రాభినయం ఆకట్టుకుంది.

మొదటి పేజీ తరువాయి

## రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఇసుక తుఫాను

ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ట్వీట్ చేశారు. కేంద్ర ప్రభుత్వ అధికారులు ఆయా రాష్ట్రాల అధికారులకు సహాయక చర్యల్లో సహకరిస్తారని ఆయన తెలిపారు. సహాయక చర్యలపై వ్యక్తిగత పర్యవేక్షణ జరుపుతున్నట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ట్వీట్ చేశారు. యోగి ప్రస్తుతం కర్ణాటక ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. యూపీ సీఎం తీరుపై కాంగ్రెస్ పార్టీ నేతలు మండిపడుతున్నారు. రాష్ట్రంలో ఇంత విషాదం చోటుచేసుకుంటే సీఎం దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సింది పోయి ఎన్నికల ప్రచారానికి వెళ్లడమేంటని నిలదీస్తున్నారు.

## బీహార్‌లో 27 మంది సజీవదహనం

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం

బిహార్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మోతీహరి ప్రాంతంలో ప్రయాణికులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. దాంతో బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 27 మంది ప్రయాణికులు సజీవ దహనమైనట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

సమాచారం అందుకున్న పోలీసులు, రక్షణ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపడుతున్నారు. స్థానికులు కూడా వారికి సాయపడుతున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం దగ్గర్లోని ఆస్పత్రికి తరలిస్తున్నారు. తీవ్రంగా గాయాలపాలైన వారికి అక్కడే అంబులెన్సుల్లో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన చికిత్స నిమిత్తం వేరే ఆస్పత్రులకు తరలిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అకాల వర్షం.. తీవ్ర నష్టం

చ్చన్నపేట జిల్లాల్లో వడగండ్ల వానకు వరిపంట తీవ్రంగా దెబ్బతింది. ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతోంది.

హైదరాబాద్‌లో..

భాగ్యనగరంలో ఒక్కసారిగా వాతారణం మారిపోయింది. దట్టమైన మేఘాలతో పలు ప్రాంతాల్లో చీకట్లు కమ్ముకున్నాయి. ఖైరతాబాద్, బషీర్‌బాగ్, నారాయణగూడ, కోఠి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, నాంపల్లి, సికింద్రాబాద్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, నాచారం, తార్నాక, ఓయూ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. జీహెచ్‌ఎంసీ అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.

ఆంధ్రప్రదేశ్‌లో అకాల వర్షం..

ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో 2 గంటలపాటు ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. విశాఖపట్నంలోనూ వర్షం పడింది. కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం, నూజివీడు, తిరువూరు, పెడనలలోనూ భారీ వర్షం కురిసింది. పలు చోట్ల పిడుగులు పడ్డాయి. మచిలీపట్నం, పెడన, గుడూరు, చల్లపల్లి, గుడ్లవల్లేరు, పామర్రు, మైలవరం తదితర మండలాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఆయా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

లోతట్టు ప్రాంతాల జలమయం... ఇరుక్కుపోయిన బస్సు

ఈదురుగాలుల బీభత్సం.. కూలిన హోర్డింగ్‌లు

నగరంలో కురిసిన భారీ వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. కాన్వెంట్ సెంటర్ వద్ద భారీగా నీరు చేరింది. దీంతో బ్రిడ్జి కింద సిటీ బస్సు ఇరుక్కుపోయింది. ప్రయాణీకులు ఆందోళనకు గురయ్యారు. తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా ఈదురుగాలుల బీభత్సం కొనసాగుతోంది. భారీ వర్షానికి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పలు చోట్ల రోడ్డుకు అడ్డంగా చెట్లు విరిగిపడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షానికి రోడ్డుపై చెట్టు కూలిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కర్నూలు జిల్లాలోని పాండ్యం, ఓర్వకళ్లు మండలంలో గాలివాన బీభత్సం సృష్టించింది. భారీ ఈదురుగాలులకు మామిడి తోటలకు అపార నష్టం వాటిల్లింది. కాయలతోపాటు చెట్లు కూలిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ఎండలతో అల్లాడుతున్న తరుణంలో కురిసిన వర్షం జిల్లా వాసులకు కాస్త ఉపసమనం ఇచ్చింది.

## కీచకులను కఠింగా శిక్షించాలి

కోరుకుంటున్నాను. అసలు ఆడబిడ్డలపై ఇలాంటి ఆరాచకాలకు పాల్పడే వ్యక్తులు భయపడే పరిస్థితి రావాలంటే పబ్లిక్‌గా శిక్షించే విధానాలు రావాలని నేను కోరుకుంటున్నాను అని పవన్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

మరోపక్క పరారీలో ఉన్న నిందితుడిని పట్టిచ్చినవారికి నగదు బహుమతి ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. వెంటనే దాచేపల్లికి వెళ్లాలని జిల్లా మంత్రులు, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌ను ఆదేశించారు. బాధిత కుటుంబానికి అండగా ఉండాలని సూచించారు.

**అమాయకురాలిపై లైంగిక దాడి అన్యాయం**

బెదిరించాడు. అయితే ఇంటికి వచ్చిన బాలిక కడుపునొప్పి అనడంతో ఆరా తీయగా కీచకపర్వం వెలుగుచూసింది. చిన్నారిపై పైశాచికంగా ప్రవర్తించిన సుబ్బయ్యను వెంటనే అరెస్ట్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని గుంటూరు జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఆందోళనలు చేపట్టారు. నిందితుడిని శిక్షించాలంటూ స్థానికులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో దాచేపల్లిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రస్తుతం నిందితుడు సుబ్బయ్య పరారీలో ఉన్నాడు.

**నరేంద్ర మోదీని విమర్శించను**

నిర్మూలన వంటి తీవ్ర సమస్యల పరిష్కారానికి తన వద్దనున్న ప్రణాళికలేమిటో వివరించాలని కోరారు. అంతేకానీ వేరొకరిపై వ్యక్తిగత దాడి చేయరాదన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ 12వ శతాబ్దంనాటి సాంఘిక సంస్కర్త బసవన్న సూక్తులను ప్రస్తావించారు. మీరు చెబుతున్నదానిని ఆచరించండి అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ తాను ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఉద్యోగాల సృష్టిపై యువతకు ఇచ్చిన హామీని మోదీ అధికారాన్ని చేపట్టిన తర్వాత మర్చిపోయారని ఆరోపించారు. రైతులకు మేలు చేయడంలో కూడా మోదీ ప్రభుత్వం విఫలమైందన్నారు.

**కాంగ్రెస్ ఆఖరి కోట కూడా కూలుతుంది**

ద్వారా కాంగ్రెస్ పార్టీని రాష్ట్రం నుంచి బయటకు సాగనంపాలని కోరారు. సిద్ధరామయ్య ప్రభుత్వాన్ని ఆయన సీదా-రూపియా (చెల్లని రూపాయి) గవర్నమెంట్ అంటూ ఎద్దేవా చేశారు. అవినీతిలో కూరుకుపోయిన కాంగ్రెస్ టిక్కెట్లను అమ్ముకుందన్నారు. కాంగ్రెస్ పార్టీ దళితులు, పేదలకు వ్యతిరేకంగా మారిందంటూ ప్రధాని ఘాటుగా విమర్శించారు. మల్లికార్జున ఖర్గేను సీఎం చేయకుండా దళితులను హస్తం పార్టీ మోసం చేసిందన్నారు. దళితులు, ముస్లింలంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను విభజించింది. ఆ పార్టీ నిజలింగప్ప విషయంలో ఎలా వ్యవహరించిందో అందరికీ తెలుసంటూ మోదీ హస్తం పార్టీ తీరును ఎండగట్టారు. ముస్లిం అయిన అబ్దుల్ కలాం, దళితుడైన రామ్‌నాథ్ కోవింద్‌లను రాష్ట్రపతులుగా చేశామని మోదీ చెప్పారు. తద్వారా ఆ వర్గాలకు చెందిన ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేశారు. కర్ణాటక నీటి సమస్యను ఏడాదిలోగా తీర్చవచ్చని చెప్పిన మోదీ.. నీటి వనరులున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంలో విఫలమైందన్నారు. దక్షిణాదికి బీజేపీ వ్యతిరేకమనే ఆరోపణలను ప్రధాని ఖండించారు. వెంకయ్యను ఉపరాష్ట్రపతి చేశాం, రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ కూడా దక్షిణాదికి చెందిన వారే. ఆమె కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారని మోదీ గుర్తు చేశారు.

## దాచేపల్లి ఘటనపై చంద్రబాబు ఆగ్రహం

నుంచి గురువారం తెల్లవారుజాము వరకూ అద్దంకి- నార్కట్‌పల్లి రహదారిపై ఆందోళన నిర్వహించారు. దీంతో దాదాపు 15 కిలోమీటర్లకుపైగా ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు ఈ ఘటనను నిరసిస్తూ దాచేపల్లిలో స్థానికులు స్వచ్ఛంద బంద్ పాటిస్తున్నారు. నిందితుడి ఇంటిని స్థానికులు ధ్వంసం చేశారు. మరోవైపు చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేయాలంటూ జీజీహెచ్ ఎదుట ప్రజా, మహిళా సంఘాలు ఆందోళన నిర్వహించాయి. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలంటూ.. సీపీఐ, సీపీఎంతోపాటు మహిళా, ప్రజాసంఘాలు నినాదాలు చేశాయి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినచర్యలు చేపట్టాలని.. అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.


అత్యాచారానికి గురైన బాలికను వైద్యచికిత్సల నిమిత్తం గుంటూరు సర్వజనాస్పత్రిలో చేర్చించారు. బాధిత బాలికను జిల్లా కలెక్టర్ కోన శశిధర్ పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని బంధువులు, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసదుపాయం కల్పించాలని వైద్యుల్ని ఆదేశించారు. తర్వాత మీడియాతో మాట్లాడిన కలెక్టర్.... ఈ ఘటన దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పోక్సో చట్టం కింద చిన్నారి కుటుంబానికి పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చేయాల్సిన చర్యలపై కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. ఎల్లుండి ఐసీడీఎస్, డీఆర్డీఏ, విద్య, మెప్మా వంటి అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి.. గ్రామగ్రామాన చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ చెప్పారు.

# వర్ష బాధితులకు వంశీకృష్ణ పరామర్శ




విశాఖపట్నం: గురువారం విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం వైకాపా సమన్వకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ 1వ వార్డు పరిధిలోగల ఊటగెడ్డ ప్రాంతాన్ని సందర్శించారు. అకాల వర్షా వలన మునిగిపోయిన ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించారు. విపరీతమైన నీరు ఇళ్లలో చేరి ఇబ్బంధులు పడుతున్న ప్రజలను చూసి చలించిపోయారు. ఆ ప్రాంతంలో ఇళ్లకు అనుకుని ఉన్న పోర్టు గోడ కూలి రాజేష్ అనే వ్యక్తి గాయాలపాలయ్యాడు. అదే విధంగా విద్యుదాఘాతం నుంచటి కూడా తప్పించుకున్నారు. రాజేష్‌ను సందర్శించిన అనంతరం ఆ ప్రాంతం మొత్తంలోగల ప్రజలందరినీ కలిసి ఏ.ఈ. సత్యనారాయణతో మాట్లాడి సమస్య మళ్లీ పురావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపమన్నారు. ప్రజలందరికీ తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో త్రినాధరావు, పల్లా దుర్గ, వెంకటరావు, పైడి, వార్డు పెద్దలు, ప్రజలు రాల్గొన్నారు.

## భీమిలి ఎమ్డీవో కార్యాలయంలో సాధారణ సమావేశం




భీమునిపట్నం: భీమిలి మండల కార్యాలయంలో గురువారం సాధారణ సమావేశం జరిగింది. ఇందులో వివధ శాఖలు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్డీవో కె.హరిప్రసాదరావు మాట్లాడుతూ భీమిలి మండలంలో ఎక్కువుగా నీటి కొరత ఏర్పడిందని, వర్షాలు సరిగా పడకపోవడం, ఎండలు తీవ్రంగా వుండం , భూగర్భ జలాలు అడుగంటడం వల్ల నీటి కొరత ఏర్పడుతొం దని , పరిశ్రమలు, బహుళ అంతస్థుల కేంద్రాలు భూగర్భ జలాలు నుండి ఎక్కువుగా నీటిని తోడడం వల్ల ఈ సమస్య ఏర్పడిందని. నీటిని వృధా చేయకుండా, ప్రతీ ఇంటి వద్ద ఇంకుడు గొయ్యలను ఏర్పాట్లు చేసుకుంటే భూగర్భ జలాలు అడుగంటకుండా నీరు పుష్కలంగా వుంటుందని అన్నారు. ఎం.పి.పి. యరబాల క్రిష్ణవేణి మాట్లాడుతూ భీమిలి మండలంలోఅభివృద్ధి పనులు ఎంతవరకు పూర్తయ్యాయి?. ఇంకా చేయవలసిన పనులు ఇంకా ఏమైనా మిగిలి ఉన్నాయా అనే పనులు గురించి చర్చించారు. ఒక వేళ చేయవలసిన పనులు మిగిలి ఉన్నట్లయితే వాటిని నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని ఆమె తెలిపారు. ఈ సమావేశం లో భీమిలి తహసిల్దార్ గంగాధర్, విస్తరణ అధికారి కుమార్, జడ్పీటీసీ సరగడ అప్పారావు, వైస్. ఎంపిపి గరికిన నాగమణి, ఎమ్పీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్నకు సమర్పించిన లేగదూడల తరలింపులో దేవస్థానం సిబ్బంది, సభ్యుల మధ్య ఘర్షణ



సింహాచలం: సింహగిరిపై వేంచేసియున్న సింహాద్రిఅప్పన్నకి భక్తులు ఎంతో భక్తితో లేగదూడలను సమర్పించడం తరతరాలగా వస్తున్న ఆనవాయితీ. మొక్కిన దూడలను మెట్లమార్గంగుండా కొండపైకి చేరుకుని ఆలయం వెలుపల కర్రలకు కట్టి మ్రొక్కు తీర్చుకొనేవారు. కానీ, కొన్ని సంవత్సరాలుగా స్వామికి భక్తులు పెరగడం, భక్తులు సమర్పించిన దూడలు కూడా భారీ సంఖ్యలో పెరుగుతుండటం వలన కొండపైన స్థలాభావం వలన గత కొన్నాళు గా కొండ దిగువున తొలిపావంచా వద్ద పాకలు వేసి వచ్చిన దూడలను యిక్కడే సమర్పిస్తున్నారు. భారీగా చేరుతున్న ఆవులు దూడలను సంరక్షించడం దేవస్థానానికి తలకు మించిన భారం అవుతోందియ భక్తులు అనారోగ్యంతో ఉన్న దూడలను, జెర్సీ దూడలను సమర్పించటం వలన కొన్ని యిక్కడికి రాగానే చనిపోతున్నాయి. దీని పరిష్కారం నిమిత్తం జిల్లా కలెక్టరు, జడ్జి గార్ల అదేశాల మేరకు వివిఎస్‌పిసిఏ సంస్థ సూచించిన సొసైటీ ద్వారా పేద గిరిజనులు, రైతులను గుర్తించి అక్కడికి తరలించి వారికి అందజేస్తున్నారు. లక్ష్మివారం నాడుకూడా తరలించడానికి సిద్ధం చేస్తున్న సమయంలో వివిఎస్‌పిసిఏ సభ్యురాలు శ్రీదేవి వారి సభ్యుల బృందంతో అక్కడికి చేరుకుని లేగదూడలను తరలించవద్దు, ఓవర్ లోడ్ చేస్తున్నారు అంటూ సిబ్బందితో వాగ్వాకి దిగటంతో దేవస్థాన సిబ్బంది వివిఎస్‌పిసిఏ సభ్యుల మధ్య ఘర్షణ జరిగింది. అనంతరం వివిఎస్‌పిసిఏ సభ్యురాలు శ్రీదేవి వాళ్ళ సభ్యులు మాట్లడుతూ దేవస్థానంలో దూడలను సంరక్షించడం మా వల్ల కాదని వదిలేస్తే మేము బాధ్యత తీసుకుని 11 మండలంలో గిరిజన పేద రైతులను గుర్తించి వారికి దత్తత ఇచ్చామని ఎప్పుడూ లేని విధంగా ఏప్రిల్‌లో 1053 దూడలలో 800 చిన్న దూడలు వచ్చాయని వాటిని ఏజెన్సీలో ఇస్తే అవన్నీ చనిపోయాయని, మాకు వాళ్లు చెబితే దేవసానానిరి చెపితే వాళ్లు పట్టించుకోపోవటం వలన మా సర్వీసు ఆపేశామని అన్నారు, మేము సపోర్ట్ చేసిన సంస్థ రైతులకు జత 6 వేలు చొప్పున అమ్మేశారని ఈ విషయం ఈఓకి కూడా ఫిర్యాదు చేశామని ఇవి అడుగుతున్నామని లేగదూడల చిన్న పిల్లలిని పంపిస్తుండటం వలన అవి చనిపోతున్నాయి వాటిని పంపించవద్దు అని మేము అడుగుతుంటే దేవస్థానం వాళ్లు మాపై దాడి చేయించి ఆడవారిని చూడకుండా బూతులు తిట్టారని సభ్యులు అన్నారు.

ఈ విషయమై దేవస్థానం ఏఈఓ కృష్ణ మాచార్యులు మరియు రాష్ట్ర ప్రధాన దేవాలయాల ఉద్యోగుల సమాఖ్య ప్రెసిడెంట్ హరి మాట్లడుతూ ఇప్పుడు ఇక్కడ ఎవరైతే వచ్చి మాపై లేనిపోని మాటలు మాట్లాడుతున్నారో వారు సూచించిన సొసైటీకే గత నాలుగు సంవత్సరాలుగా దూడలను ఇస్తున్నామని ఇన్నాళ్లు లేని ఇబ్బంది ఇప్పుడు ఎందుకు వచ్చిందని వాళ్లకు ట్రాన్స్‌పోర్ట్ భరించలేమంటే దేవస్థానం భరిస్తుందని అన్నారు. జిల్లా కలెక్టరు జడ్జి ఆదేశాల మేరకు అరిలోవ డాక్టరు వైద్యం అందిస్తున్నారని మేము ఓవర్లోడ్ చేస్తున్నామని అభియోగం చేస్తున్నారని రికార్డ్స్ ఉన్నాయని నిజనిర్ధారణకు బయటకు రికార్డ్స్ పెడితే తప్పు మేము చేసామో వాళ్లు చేసారో తెలుస్తుందని వాళ్లు దేవస్థానం పరిరక్షించాలని అంటున్నారు అని 8 నెలలలో 3400 దూడలు వచ్చాయని వాటికి వసతి పోషణకు, సిబ్బందికి ఎంత ఖర్చు అవుతుందని అదంతా దేవస్థానానికి అదనపు భారం అని కొత్త గోశాలలో 100 ఎకరాలలో 300 గోవులను దేవస్థానం సంరక్షణ పోషణ చేస్తుందని ఆయన అన్నారు జిల్లా యంత్రాంగం చెప్పినట్టు తరలిస్తున్నామని అందులో ఏ మైన లోపాలు ఉంటే చేపితే బాగుంటుందని అంతేకాని విధులకు అడ్డువచ్చి మా సిబ్బందికి దుర్భాషలాడి సిబ్బందిపై దౌర్జన్యం చేసి జిల్లా యంత్రంగం చెప్పిన విధులకు ఆటంకం కలిగిస్తున్నారని దీనిపై చర్చించి పోలీస్ కంప్లయింట్ ఇస్తామన్నారు నాలుగు సంవత్సరాలలో ఎప్పుడు లేనిదీ ఇప్పుడే ఇలాచేయడానికి కారణం దేవస్థానం నుంచి 5 ఎకరాలు వారు కోరారని అది ఇవ్వలేదని అక్కసుతో దేవసానాన్ని ఇబ్బందులు పెట్టడానికి ఇలా చేస్తున్నారన్నారు. దయచేసి భక్తులు జెర్సీ ఆవులను, అనారోగ్యంతో ఉన్న పెయ్యిలను, తల్లిపాలు త్రాగే దూడలను దయచేసి భక్తులు సమర్పించవద్దని స్వదేశీ ఆవుదూడలను మాత్రమే సమర్పించాలని కోరారు.

# భోగాపురంలో ఎయిర్‌పోర్టుకు సింహాద్రి అప్పన్నగా నామకరణం చేయాలి




మాధవధార: భోగాపురంలో నిర్మించనున్న ఎయిర్ పోర్టుకు సింహాద్రి అప్పన్న పేరును నామకరణం చేయ్యాలని విశాఖ రైల్వే స్టేషన్‌లో సింహాద్రి అప్పన్న ప్రచార సమైఖ్య, మాధవస్వామి శ్రీవారి సేవా సంఘం అద్వర్యంలో ప్రయాణికులకు కరపత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా సింహాద్రి అప్పన్న ప్రచాన సమైఖ్య నిర్వహకులు సనపల నారాయణస్వామి మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఎంతో ప్రముఖ్యత చెందిన సింహాద్రి అప్పన్న పేరును ఎయిర్‌పోర్టు నామకరణం చేయ్యడం వల్ల ఉత్తరాంధ్ర జిల్లాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ సందర్భంగా బేనర్‌తో ప్రచారం నిర్వహించారు. ఎయిర్‌పోర్టుకు సింహాద్రి అప్పన్న పేరును నామకరణం చేయ్యాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి అప్పన్న ప్రచార సమైఖ్య సభ్యులు సనపల నారాయణస్వామి, మాధవధాస్వామి శ్రీ వారి సేవా సంఘం కమిటి సభ్యులు పేడాడ వెంకటరావు, ఎస్.భానుప్రకాశ్, సనపల రమేష్, జివి.రమణ, ఎస్. రవికుమార్, పేడాడ సత్యనారాయణ, ఎస్.రవికుమార్‌స్వామి, వై.అనురాధ, ఎస్.కమలయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సన్ స్కూల్‌లో అభినందన సభ

భీమునిపట్నం: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 10/10 జిపిఎ 30 మందిని మరియు తొమ్మిది పాయింట్లు దాటిన విద్యార్ధులను అభినందిస్తూ సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సమయాన్ని వృధా చేయకుండా క్రమబద్ధంగా, ప్రణాళికను రూపొందించుకుని చదవాలని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ఉపాద్యాయుల, తల్లిదండ్రుల సూచనలను ,సలహాలను పాటించాలని అన్నారు. అలాగే పూర్తిగా టెక్స బుక్‌ని చదవడం చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్ స్కూల్ స్టాఫ్ విద్యార్థుల తల్లి దండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంసెట్‌లో భీమిలి వాసికి 374 ర్యాంక్



భీమునిపట్నం: గురువారం ప్రకటించిన ఎంసెట్ ఫలితాల్లో భీమిలి బ్యాంకు కాలనీకి చెందిన కాగుపాటి చైతన్య అంజనీకుమార్ ఎంసెట్‌లో 374వ ర్యాంక్ సాధించాడు అంజనీకుమార్ విశాఖ అశీల్ మెట్ట వద్ద నారాయణలో ఇంటర్ అభ్యసించాడు .యాజమాన్యం ప్రతినిధులు అంజనీకుమార్‌ను అభినందించారు.

# ఇల్లు కూలి ఇద్దరికి స్వల్ప గాయాలు

భీమునిపట్నం: ఇల్లు కూలి ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయనే సంఘటన స్థానిక తగరపువలస కంపెనీ క్వార్టర్‌లో జరిగింది. బాధితులు ఇచ్చిన వివరాలు ప్రకారం బుధవారం రాత్రి తల్లి, కుమార్తె అన్నపూర్ణలు ఇంట్లో పడుకున్నారు. కాగా గురువారం తెల్లవారుజామున 6 గంటలకు అనుకోకుండా వర్షం కురిసింది. దాంతో వర్షం పడుతోంది కదా అనీ ఇద్దరూ ఇంట్లోనే ఉన్నారు. ఒక్కసారిగా ఇంటి వెనుక భాగం కూలడంతో ఇద్దరికీ స్వల్పంగా గాయాలయ్యాయని తెలిపారు. ఎన్నోసార్లు ఈ విధంగా క్వార్టర్స్ కూలిపోయి చాలా మంది గాయపడిన సంఘటనలు జరిగాయని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలనీ వారు చెబుతున్నారు.

# ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం



విశాఖపట్నం: రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి గురువారం స్థానిక ఆరిలోవలోని 2వ వార్డు ప్రాథమిక పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో అరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. గాజువాకలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో అధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా మంగళవారం 150 మందికి దంత పరీక్షలు, 100 మందికి కంటి వైద్య పరీక్షలు, 150 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు ఒమ్మి సన్యాసిరావు, ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, లేళ్ళ కోటేశ్వర రావు, దేవారెడ్డి, పి.వి.రామారెడ్డి, శంకరావు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వదర్శనం కౌంటర్లలో మార్పులు



తిరుపతి : కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు పారదర్శకంగా సేవలందించే క్రమంలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన సమయ నిర్దేశిత సర్వదర్శనం కౌంటర్లలో బుధవారం నుండి పూర్తి స్థాయిలో టోకెన్లు జారీ చేస్తున్నట్లు తిరుమల జెఈవో కె.ఎస్.శ్రీనివాసరాజు తెలిపారు.

తిరుమలలోని అన్నమయ్య భవనం వద్ద గురువారం ఉదయం టిటిడి తిరుమల జెఈవో కె.ఎస్.శ్రీనివాసరాజు మీడియాతో మాట్లాడుతూ క్యూలైన్లు, కంపార్ట్‌మెంట్లలో భక్తులు ఎక్కువ సమయం వేచి ఉండకుండా నిర్దేశిత సమయంలో స్వామివారి దర్శనం కల్పించేందుకు సమయ నిర్దేశిత సర్వదర్శనం కౌంటర్లను ఏర్పాటుచేసినట్టు తెలిపారు.

ఇదివరకు ప్రవేశ పెట్టిన రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను ఆన్‌లైన్‌లో పొందిన భక్తులు నిర్ణీత సమయంలో శ్రీవారి దర్శనం చేసుకొంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా గత ఏడాది జూలై నుండి శ్రీవారి మెట్టు, అలిపిరి నడకదారిలో తిరుమలకు విచ్చేసే భక్తులకు ప్రతి రోజు వారు కోరిన సమయానికి 20 వేల దివ్యదర్శనం టోకెన్లు కేటాయిస్తున్నామన్నారు. దివ్యదర్శనం భక్తులు ఏలాంటి నిరీక్షణ లేకుండా దాదాపు 2 గంటలలోపు స్వామివారి దర్శనం చేసుకుంటున్నట్లు వివరించారు.

ఇందులో భాగంగా గత ఏడాది డిసెంబరులో ఆధార్ నంబరు ద్వారా 6 రోజులపాటు ప్రయోగాత్మకంగా అమలుచేసిన సమయ నిర్దేశిత సర్వదర్శనం విధానం విజయవంతమైందన్నారు. అదేవిధంగా తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి విచ్చేసే భక్తులు ఆధార్ కార్డుతో వస్తే, నమోదు చేసుకొని వారు నిర్దేశిత సమయానికి స్వామివారి దర్శనం కేటాయిస్తున్నట్లు తెలిపారు. గత 5 రోజులుగా పరిమితసంఖ్యలో భక్తులకు టోకెన్లు మంజూరు చేయడం ద్వారా అప్లికేషన్, దానిలోని సమస్యలను పూర్తిస్థాయిలో పరిశీలించి, పరిష్కరించినట్లు వివరించారు. మే 2వ తేదీ నుండి భక్తులకు పూర్తి స్థాయిలో సమయ నిర్దేశిత సర్వదర్శనం టోకెన్లు మంజురు చేస్తున్నట్లు తెలియచేశారు. టోకెన్లు పొందిన భక్తులు సమయం ఉన్న పక్షంలో తిరుపతిలోని ఆలయాలతోపాటు శ్రీనివాసమంగాపురం, తిరుచానూరు, అప్పలాయగుంట, నారాయణ వనం, చంద్రగిరి ఆలయాలు, తిరుమలలోని వివిధ ప్రాంతాలను దర్శించుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం ఆధార్ కార్డు లేదా ఓటర్‌కార్డును పరిగణనలోకి తీసుకుంటున్నట్టు చెప్పారు. 12 నుండి 18 సంవత్సరాల వయస్సువారికి ఆధార్ లేదా ఐరిష్ ద్వారా టోకెన్లు కేటాయిస్తామన్నారు. తిరుమల, తిరుపతి, కాలినడక మార్గాల్లో 109 కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరుమలలో సిఆర్‌వో వద్ద 10 కౌంటర్లు, ఆర్టీసి బస్టాండ్‌లో 8 కౌంటర్లు, కౌస్తుభంవద్ద 8 కౌంటర్లు, నందకంలో 4 కౌంటర్లు, శ్రీవారి మెట్టు మార్గంలో వచ్చే భక్తులకు ఎమ్‌బిసిలో 3 కౌంటర్లు, శ్రీవారి మెట్టు మార్గంలో 7, అలిపిరి నడకమార్గంలో 12 కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. తిరుపతిలో విష్ణునివాసంలో 22, శ్రీనివాసంలో 5, భూదేవి కాంప్లెక్స్‌లో 10, ఆర్టీసీ బస్టాండ్ 12, రైల్వేస్టేషన్ వెనుకవైపుగల 2, 3 సత్రాలలో 8 కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు.

## సిగ్నల్ ప్రోసెసింగ్ పై గీతం లో ఎఫ్‌డిపి కార్యక్రమం




సాగర్‌నగర్ : ఇంజనీరింగ్ కళాశాలలలో పనిచేస్తున్న అద్యాపకులకు విఎల్‌ఎస్‌ఐ, సిగ్నల్ ప్రోసెసింగ్ లలో పస్తున్న సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇసిఇ విభాగం ఆద్వర్యంలో ఫ్యాకల్టీ డపలప్‌మెంట్ కార్యక్రమాన్ని గురువారం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మి ప్రసాద్ ప్రారంభించారు. దేశంలోని ప్రముఖ ఎన్‌ఐటి వరంగల్‌కు చెందిన ఐసిటి అకాడమి కో-ఆర్డినేటర్ డాక్టర్ జె.రవికుమార్,తదితరులు పాలొన్నారు.

ఇసిఇ విభాగం అధిపతి ప్రొఫెసర్ పి.వి.వై.జయశ్రీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలనుంచి హజరైన 100 మంది ఫ్యాకల్టీ సభ్యులకు సిగ్నల్ ప్రోసెసింగ్ తో పాటు టిక్యాడ్ పరిజ్ఞానం తదితరాలపై అవగాహన కల్పిస్తామన్నారు.ఇసిఇ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.రవికుమార్, డాక్టర్ ఐ.శ్రీనివాస రావు, డాక్టర్ బి.రాజేష్ కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## తాటాకు ఇల్లు దగ్ధం

కొయ్యూరు : మండలంలో బూదరాళ్ల పంచాయతీ సాకులపాలెం గ్రామంలో వెలుసూరి శ్రీరామ్మూర్తికి నివాసముంటున్న తాటాకు పూరిల్లు అగ్నికి ఆహుతై సుమారు రూ.2లక్షల ఆస్తినష్టం సంభవించింది. గురువారం శ్రీరామమూర్తి కుటుంబీకులు మధ్యాహ్నం భోజనాలు ముగిసిన తర్వాత పొలం పనులు నిమిత్తం వెళ్లిన తర్వాత అగ్ని ప్రమాదం సంభవించింది. ఇంట్లో ఉన్న 20 బస్తాల ధాన్యం, 60వేల నగదు, 2బస్తాల జీడిపిక్కలతో పాటు పట్టాదారు పాసు పుస్తకాలతో సహా సమస్తం అగ్నికి ఆహుతైందని కట్టుబట్టలతో మిగిలామని బాధితుడు శ్రీరామ్మూర్తి ఫోన్‌లో సంఘటన తెలిపాడు. ఈ విషయమై తహశీల్దార్ కార్యాలయంకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనకు అధికారులు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అదే విధంగా గురువారం గాలివాన భీభత్సం నివాస గృహం కూలీ రూ.50వేలు ఆస్తి నష్టం సంభవించింది.రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన ఆకాశపు రామకృష్ణ చెందిన తాటాకు నివాసం కూలిపోయింది. తమకు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు.

## పట్టపగలే చోరీ

కొయ్యూరు : మండలంలో ఆడాకుల పంచాయతీ కృష్ణాపురం గ్రామంలో పట్టపగలే ఒక ఇంట్లో చోరీ జరగడం స్థానికంగా చర్చనీయాంశమైంది. బాధితుడు పేగు భీమరాజు గురువారం కొయ్యూరు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పేగు భీమరాజు కుటుంబీకులు బుధవారం ఇంట్లో లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపులు బీరువా తలుపు ఇనుపరాడ్డుతో తొలగించి అందులో రూ.70వేల నగదు, తులంన్నర బంగారు గొలుసు, 1/4తులం చెవి దిద్దులు, 20 తులాల వెండి పట్టీలు మాయమయ్యాయి. సాయంత్రం చేరుకున్న బాధిత కుటుంబీకులు లబోదిబోమంటూ చోరీ జరిగిన తీరును బట్టి స్థానికులే చోరికి పాల్పడి ఉంటారని అనుమానాలు వ్యక్తం చేశారు.

# ఆర్‌ఓ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ

యలమంచిలి రూరల్ : మండలంలో పేట బయ్యవరం గ్రామంలో మైహోమ్స్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో ఎనిమిది లక్షల రూపాయలతో నిర్మాణం చేస్తున్న ఆర్‌ఓ ప్లాంట్‌కు ఆ ఫ్యాక్టరీ ప్రతినిధి వివిఎస్.చౌదరి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు అధిక శాతం కలుషిత నీరు వల్ల తరచూ అనారోగ్యాలకు గురవుతున్నారని, వీరికి శు ద్ధజలాలను అందించేందుకు ఈ ఆర్‌ఓ ప్లాంట్ నిర్మాణం చేపట్టామన్నారు. ఇలాగే మరికొన్ని గ్రామాల్లో త్వరలో ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ గొన్నాబత్తుల నాగేశ్వరరావు, సర్పంచ్ గెంజి శ్రీను, ఫ్యాక్టరీ సిఎస్ఓ వెంకటరావు, ఏజిఎకం శ్రీనివాసరావు ఉన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## నేడు బిఎల్ఓలకు శిక్షణ

నర్సీపట్నం : ఎన్నికల సంఘం కొత్తగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్(ఇఆర్ఒ) నెట్‌పై పోలింగ్ బూత్ స్థాయి అధికారులు(బిఎల్ఒ)కు ఈ నెల 4న ప్రత్యేక శిక్షణ స్థానిక కృష్ణాపేలస్‌లో నిర్వహించనున్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాల బిఎల్ఒలు పాల్గననున్నారు. నియోజవర్గాలకు సంబంధించి ఎన్నికల సమాచారంతో ఇకపై ప్రత్యేకంగా ఈఆర్వో నెట్‌ను అమల్లోకి తీసుకురానున్నారు.

## విద్యుత్ సమస్యలను నియంత్రిస్తాం

యలమంచిలి రూరల్ : విద్యుత్ సమస్యలను నియంత్రిస్తామని ఈపిడిసిఎల్ ఏడీఈ ఆనంద్ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ యలమంచిలి పట్టణంలో ఏసిలు బాగా పెరగడంవల్ల తరచూ సరఫరా ట్రిప్ అవుతుందన్నారు. అదనంగా 47 ట్రాన్స్‌పార్మర్లు వేయాలని నిర్ణయించామన్నారు. అవి వేసి ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు.

### పెన్ స్కూల్లో

## స్టీమ్ విద్యతో నూతన ఒరవడికి శ్రీకారం



విశాఖపట్నం: గత 36 సంవత్సరాలుగా విశాఖనగరంలో తనదైన రీతిలో అత్యున్నత విద్యావిధానం అందిస్తున్న పెన్‌స్కూల్ స్టీమ్ అనే నూతన విధానానికి శ్రీకారం చుట్టినట్లు ఛైర్ పర్సన్ అనిత పెరీరా అన్నారు. అక్కయ్య పాలెం పెన్‌స్కూల్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎస్-సైన్స్, టి-టెక్నాలజీ, ఈ-ఇంజనీరింగ్, ఎ-ఆర్ట్, ఎం-మ్యాథ్స్ ఈ అయిదు విభాగాలలో రాణించి నప్పుడే విద్యార్థులు మారుతున్న విద్యా విధానంలో వెనుకబాటుతనం లేకుండా ముందుకు సాగుతారన్నారు.

క్రియా ఎక్స్ ఎల్(స్టీమ్)విధానంతో విద్యార్థులు మేధాశక్తి, నైపుణ్యం ప్రయోగా త్మకంగా మెరుగుపరిచేందుకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ సమా వేశంలో పెన్ స్కూల్ వైస్ ఛైర్‌పర్సన్ తేజ్ పెరీరా, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌కు కేటాయించిన

## 250 గృహాలు మంజూరు

**జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్**



విజయనగరం : రాష్ట్ర ప్రభుత్వ కోటాలో జిల్లాకు ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకం కింద 2017-18 సంవత్సరానికి జిల్లా కలెక్టర్‌కు 250 గృహాలు కేటాయించడమైందని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ తెలిపారు.

దీనిపై ప్రభుత్వం వారు సర్క్యులర్ (రేఖానెం.1214/ ఆర్అండ్‌యుహెచ్.ఎ1/2015-5, హౌసింగ్ (ఆర్అండ్ యుహెచ్.ఎ1శాఖ, తేదీ 25.07.2017) జారీ చేయడమైనదన్నారు. ఈ గృహాలలో అగ్ని ప్రమాద బాధితులకు 158, పార్లమెంటు సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు దత్తత గ్రామమైన నెల్లిమర్ల మండలం సారిపల్లి గ్రామాలకు 76 గృహాలు కేటాయించడమైందన్నారు. అదేవిధంగా కొత్తవలస మండలం చినరావుపల్లి ఎస్సీ, ఎస్టీ నిర్వాసితులకు 16 గృహాలు మంజూరు చేసామన్నారు. తనకు ప్రభుత్వం కేటాయించిన 250 గృహాలు లబ్ధిదారులకు మంజూరు చేసామని ఆయన తెలిపారు.

## వినియోగదారుల సమాచార కేంద్రం పున:ప్రారంభం

నర్సీపట్నం : నర్సీపట్నం వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రాన్ని పున:ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి పి.ప్రభాకర్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్‌లో నర్సీపట్నం వినియోగదారుల సంఘం కార్యదర్శిగా ఉన్న పసుపులేటి శ్రీనివాస్ ఆకస్మిక మరణంతో గత కొద్ది కాలంలో నర్సీపట్నంలో వినియోగదారుల చైతన్యానికి సంబందించి స్థబ్దత నెలకొందన్నారు. ఇక నుంచి నర్సీపట్నం మండలంలో వినియోగదారులకు సంబంధించి ఏ సమస్యనైనా త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. దీనికి సంబంధించి ఎటువంటి సలహాలు కానీ, ఫిర్యాదులు కానీ ఇవ్వవలసిన వారు సెల్‌ఫోన్ నెంబర్లు 9553731537, 7386500444లను సంప్రదించాలని లేదా నేరుగా బిసి కాలనీలో ఉన్న వినియోగదారుల సంఘం కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

## 7 నుంచి జ్ఞానధార కార్యక్రమం

రావికమతం : ఈ నెల 7 నుంచి జ్ఞానధార కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు ఎంఇఒ కాగిత అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన 143 మంది 5వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి చదువుకున్న 457 మంది విద్యార్థులకు నెల రోజులు పాటు వసతితో కూడిన బోధన అందిస్తామన్నారు. మరుపాక మోడల్ స్కూల్‌లో 319 మందికి, గర్నికం కేజిబివిలో 281 మందికి శిక్షణ ఇస్తామన్నారు. ఇందుకు 12 మంది స్కూల్ అసిస్టెంట్‌లు, ముగ్గురు ఎస్‌జిటిలు, ముగ్గురు పిఈటిలను నియమించామన్నారు. నెల రోజుల పాటు గణితం, ఫిజికల్ సైన్స్, నేచురల్ సైన్స్, ఇంగ్లీషు సబ్జెక్టులపై శిక్షణ ఉంటుందన్నారు. కేంద్రాల పర్యవేక్షణకు ఇద్దరు చొప్పున గెజిటెడ్ ఆఫీసర్లను కూడా నియమించామని చెప్పారు. కాగా ఉపాధ్యాయులు, వసతి సిద్దంగా ఉన్నా భోజనానికి అవసరమైన బడ్జెట్ విడుదల చేయకపోవడంతో జ్ఞానధార ప్రారంభంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## తాగునీటి ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించాలి

రోలుగుంట : గ్రామాల నుంచి వచ్చే తాగునీటి ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కరుణ అన్నారు. ఫ్లోరైడ్ సమస్య ఉన్న గ్రామాల వారీగా బోర్లు, తాగునీటి పథకాలపై వస్తున్న ఫిర్యాదులపై చర్చించారు. ఫ్లోరైడ్ సమస్య ఉన్న గ్రామాలకు తాగునీరులో ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించామన్నారు. పైపులైన్ లీకులు అరికట్టేందుకు ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేయాలని చెప్పారు.

ఐదు రోజుల్లో పది బోర్లు మరమ్మత్తులు చేశామని, ముందస్తుగానే సమస్య తెలుసుకొని పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**ఆఖరు తేదీ జూన్10 - ఆర్‌డిడి ప్రిన్సిపల్ కన్నబాబు**

విజయగరం : హ్యాండ్‌లూవమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజి డిప్లొమా కోర్సులో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆర్‌డిడి/ప్రిన్సిపాల్ కె.కన్నబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని వెంకటగిరిలో గల ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీలో 47 సీట్లు, తమిళనాడు సేలంలో 11 సీట్లు, కర్నాటకలోని గడక్‌లో 4 సీట్లు మొత్తం 62 సీట్లు ఉన్నాయన్నారు. ఈ కోర్సు మూడు సంవత్సరాల పాటు ఉంటుందని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు అర్హులన్నారు. అభ్యర్థులు పదవ తరగతి లేదా తత్సమానమైన పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. 2018 జూలై1 నాటికి బిసి, జనరల్ కేటగిరీలకు చెందిన వారికి 15 నుంచి 23 సంవత్సరాలు మధ్య, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలవారికి 25 సంవత్సరాల వయస్సు ఉండాలన్నారు. దరఖాస్తులు జూన్ 10 వరకు సమర్పించవచ్చునన్నారు. మరిన్ని వివరాలకు 9399936872, 9866169908, 9010243054 నెంబర్లను సంప్రదించవచ్చునన్నారు.

## 99.97 శాతం ఓడిఎఫ్ పూర్తి చేసాం

### జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్



విజయనగరం : జిల్లాలో 99.97 శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ స్పష్టం చేశారు. 73 శాతం జియో టేగింగ్ పూర్తి చేశామని వివరించారు. జిల్లాలో నేటికి 138 మరుగుదొడ్లు నిర్మించాల్సి వుందని రెండు రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పారు. గురువారం స్వచ్ఛభారత్ మిషన్ అండర్ సెక్రటరీ రామ్‌గోపాల్ సింగ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనె 10వ తేదీ నాటికి ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా ప్రకటించాలని సూచించారు. స్వచ్ఛ గ్రాహీలను కొనసాగించాలని స్పష్టం చేశారు. ఓడిఎఫ్ వివరాలను డేష్ బోర్డులో పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఓడిఎఫ్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని చెప్పారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఓ టి.వెంకటేశ్వరరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్‌ఇ ఎన్.వి.రమణమూర్తి, డ్వామా పిడి బి.రాజగోపాలరావు, డిపిఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ విద్యుత్‌శాఖ అధికారులతో సమీక్ష



గోపాలపట్నం: విశాఖ పశ్చిమ నియోజకవర్గం విద్యుత్ శాఖాధికారులతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు సమీక్ష నిర్వహించారు. విద్యుత్ స్థంబాలు, ఎల్‌ఈడి లైట్లు, దానికి సంబంధించిన పరికరాల నిమిత్తం 15లక్షలు నిధులు జివియంసి ద్వారా విడుదల చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 130 కరెంట్ పోల్స్ వేసే విధంగా ఏర్పాట్లు చేశామని, వార్డుల వారీగా అసంపూర్ణంగా వున్న సమస్యలను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అండగా వుండాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఈఈ నాగేశ్వర రావు, జివియంసి విద్యుత్‌శాఖ అధికారులు డిఈ రమణ, ఈఈ రత్నంరాజు, ఎఈ నాగరాజు, దేశం నాయకులు పెతకంశెట్టి శ్యామ్‌సుధాకర్, బంగారు తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న ఒక రోజు సమ్మె



విశాఖపట్నం: ఆల్ ఇండియా డిఫెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ఎన్ఎస్‌టిఎల్ సిఇ యూనియన్ గురువారం ఎన్ఎస్‌టిఎల్, డైరెక్టర్ ఓ.ఆర్.నందగోపన్ కు ఈనెల 18న ఒక రోజు సమ్మె నోటీసుకు ఎన్ఎస్‌టిఎల్ సిఇ యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.వి.ఎస్.ఎన్.మూర్తి ఆధ్వర్యంలో జరిగింది. గత కొద్ది సంవత్సరాలుగా డిఆర్‌డిఓ ఎంప్లాయిస్ యొక్క కనీస కోర్కెలను కూడా డిఆర్‌డిఓ అధినాయకత్వం పట్టించుకోలేదు. ముఖ్యంగా డిఆర్‌డిఓను ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వకూడదు. డిఆర్‌టిసి & అడ్మిన్, ఎలైడ్ కాడర్ ఉద్యోగుల కాడర్ రీస్ట్రక్చర్ విషయంలో నిర్లక్ష్యం చూపడం వంటి విషయాలపై డిఆర్‌డిఓ ఉద్యోగులు వ్యతిరేకత వలన ఈ సమ్మెలో ఎన్ఎస్‌టిఎల్‌తో పాటు దేశంలో పలు ఉద్యోగులు పాల్గొంటారు. సిహెచ్.చంద్రశేఖర్, అప్పలరాజు, కనకరాజు, అమర్, రమణ, యూనియన్, జెమ్ & వర్క్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అటల్ పింఛను పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ఎల్‌డిఎం గురవయ్య**




విజయనగరం : పేద కార్మికులు ఉద్యోగ విరమణ అనంతరం వృద్ధాప్యంలో ప్రతినెల ఆదాయం వచ్చేవిధంగా అటల్ పించను పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఎల్‌డిఎం గురవయ్య అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అటల్ పించను పథకంపై అవగాహన, నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ పించను పథకంలో అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులు ఎదుర్కొనే సుదీర్ఘ సమస్యల పరిష్కారం కోసం ఈ పథకం దోహదపడుతుందన్నారు. దీనిలో నమోదు చేయించుకొని ఖచ్చితంగా నిర్ణీత కాలానికి ప్రీమియం కట్టిన వారికి నెలకు రూ.1000 నుంచి 5000 వరకు పించను లభిస్తుందని, అన్ని బ్యాంకుల ఖాతాదారులు ఈ పథకంఓ చేరవచ్చన్నారు. 18 నుంచి 40 ఏళ్ల వయస్సు ఉన్న కార్మికులు అర్హులని, ఆధార్‌కార్డు, మొబైల్ నెంబరు ఉండాలని, ప్రస్తుతం ఆధార్ లేకపోతే తర్వాత ఇవ్వవచ్చన్నారు. వయస్సును బట్టి, పించను సొమ్ము ఆధారంగా నెలవారి కట్టవలసి ఉంటుందన్నారు. 60 ఏళ్లు వయస్సు వచ్చిన తర్వాత ఈ పథకం నుండి తప్పించబడుతుందని, ఖాతాదారుడికి పించను సొమ్ము వస్తుందన్నారు. ఖాతాదారుడు ఏదైనా కారణంతో మరణిస్తే పించను జీవిత భాగస్వామికి అందిస్తామని, ఇద్దరు మరణిస్తే నామినీకి ఇవ్వబడుతుందన్నారు. లబ్ధిదారుడు 60 ఏళ్లకంటే ముందే మరణించిన, నయంకాని వ్యాధితో బాధపడుతున్నట్లయితే పించను మొత్తాన్ని తీసుకునేందుకు అనుమతించడం జరుగుతుందన్నారు. సక్రమంగా కట్టని పక్షంలో అపరాధ రుసుం ఉంటుందన్నారు. దీనికి ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

మెప్మా పిడి ఎం.లక్ష్మునాయుడు, డిఆర్‌డిఎ ఎపిడి వి.మురళి, ఎఎల్ఓ అరుణ, ఆర్ఎస్ఇటిఐ డైరెక్టర్ టి.ఫణికుమార్, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ ఎస్.శ్రీనివాస్, ఎఎల్‌డిఎం ఎ.శ్రీనివాస్, బ్యాంకులు, ప్రభుత్వ అధికారులు కూడా పించను పథకంపై అవగాహన పర్చారు.

ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలు, అసంఘటిత కార్మికులు, గ్రూపు లీడర్లు, వివిధ సంఘాల కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## దత్తత పాఠశాల విధ్యార్ధులను అభినందించిన జిల్లా పోలీసులు



విజయనగరం : సబ్ డివిజినల్ పోలీసు కార్యాలయంలో గురువారం విజయనగరం సబ్ డివిజన్‌లో పోలీసులు దత్తత తీసుకున్న పాఠశాలలో చదువుకొని 2018వ సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో 9.0, అంతకంటే ఎక్కువ జిపిఎ పాయింట్లు సాధించిన విధ్యార్థులతో,

వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి వారిని విజయనగరం డిఎస్పీ ఎ.వి.రమణ అభినందించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్‌లో గల 14 దత్తత పాఠశాలల నుండి 84 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. దత్తత పాఠశాలల హెడ్ మాస్టర్‌లను విజయనగరం డిఎస్పీ ఎ.వి.రమణ శాలువాలతో సన్మానం చేసి సత్కరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విధ్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సంధర్బంగా డిఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జి.పాలరాజు ఆదేశాల మేరకు సబ్‌డివిజన్‌లో ప్రభుత్వ పాఠశాలలను, పోలీసులుదత్తత తీసుకొని అభివృద్ధిచేయడం అభినందనీయమని, దీనంతటికీ ముఖ్య ప్రేరణ జిల్లా ఎస్పీ పాలరాజు అని తెలియజేశారు. దత్తత పాఠశాలలో చదివి అధిక మార్కులు సాధించిన విధ్యార్థులను అభినందించి, జీవితంలో వారు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా జొన్నవలస పాఠశాల హెడ్‌మాస్టారు విజయకుమార్ మాట్లాడుతూ ఒకప్పుడు పోలీసులకు ప్రజలకు చాలా ఆంతర్యం ఉండేదని ప్రస్తుతం ఇటువంటి కార్యక్రమాలతో పోలీసుల పట్ల ఉండే భయం ప్రజల్లో తొలగి స్నేహభావంతో మెలగడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఎపి మోడల్ స్కూల్ హెడ్ మాస్టార్ మాట్లాడుతూ పాఠశాలల దత్తత అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పేద విద్యార్థులకు ఆత్మస్థైర్యం నింపుతున్న జిల్లా ఎస్పీ పాలరాజుకి జిల్లా ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. అనంతరం విద్యార్థులు మాట్లాడి వారి అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం 1వ పట్టణ సి.ఐ చంద్రశేఖర్, 2వ పట్టణ సి.ఐ బి.వి.జె.రాజు, విజయనగరం రూరల్ సిఐ డి.లక్ష్మణరావు, భోగాపురం సర్కిల్ సిఐ రఘువీర్ విష్ణు, ఎస్.కోట సర్కిల్ సిఐ వై.రవి, కొత్తవలస సిఐ ఆర్.శ్రీనివాసరావు, విజయనగరం సబ్ డివిజన్‌లో గల వివిధ పోలీసు స్టేషన్‌ల ఎస్సైలు పాల్గొన్నారు.

## ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయండి

### ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.పద్మాకర్

విజయనగరం : రానురాను నిర్వీర్యమౌతున్న ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని లేదంటే భవిష్యత్‌లో నష్టాల్లో కూరుకుపోతుందని ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.పద్మాకర్ డిమాండ్ చేశారు. గురువారం జెడ్పీ గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వేసిన కమిటీ సభ్యుల్లో కూడా రాజకీయ ఒత్తిడి ఉందన్నారు. కేవలం రాజకీయ నిఉద్యోగులకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతోనే అధికారులను, సభ్యులను నియమిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాంగెస్ పార్టీ హయాంలో కమిటీ నియమాకాల్లో కార్మికులకు కూడా ప్రాతినిధ్యం కల్పించేందుకు సిద్ధమైందని గుర్తుచేశారు. ఽంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇంధన ధరల నియంత్రణ చేతకాక పరస్పరం ఒకరిపై ఒకరు తప్పిదాలను నెట్టుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ విబేధాల వల్ల ఆ ప్రతిపాదన ప్రక్కకు పెట్టారని వివరించారు. జూలై నాటికి యూనియన్ల గుర్తింపు ఎన్నికలు వస్తున్నాయని ఈ లోగా కార్మికుల డిమాండ్లు పరిష్కరించకపతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆర్టీసి డిపో కేంద్రాల్లో చాలా స్థలాలు ఖాళీగా ఉన్నాయని వాటి స్థానంలో టైర్ల తయారీ, బేటరీల తయారీ కేంద్రాలు స్థాపిస్తే ప్రత్యన్నమయ విధానంతో నష్టాలు పూడించవచ్చని తెలిపారు. అలాగే టూడ్‌స, పార్శిల్, సివిల్ సప్లైని కూడా జత పరిస్తే లాభాల బాటలో ఆర్టీసి నడుస్తుందని పేర్కొన్నారు. తయారీ కేంద్రాల స్థాపన వలన సుమారు 700 కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుందని తెలిపారు. కార్మికుల సమస్యలను గూర్చి ప్రస్తావిస్తూ 2015 నుంచి వేతన సవరణలు జరపకుండా వాయిదాలు వేస్తున్నారని, కార్మికులకు ఉద్యో బధ్రత కరవైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ నిర్ణయం తీసుకోకపతే భవిష్యత్‌లో మా నుంచి సహకారం ఉండదని పరోక్షంగా హెచ్చరించారు. ప్రత్యేక హొదాకు మద్ధతుగా ఏ పార్టీతో కలియకుండా పోరాటం చేస్తామి స్పష్ట చేశారు.

ఈ సమావేశంలో రాష్ట్ర యూనియన్ ఉపాధ్యక్షులు సత్యనారాయణ, రాష్ట్ర జోనల్ కార్యదర్శి భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మోడి వైఖరికి నిరసనగా సైకిల్ యాత్ర



అన్నవరం/తొండంగి : తూ.గో.జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం తొండంగి గ్రామం నుంచి తుని నియోజకవర్గ ఇంచార్జ్ యనమల కృష్ణుడు నాయకత్వంలో కేంద్ర మొండి వైఖరికి నిరసనగా మండల పార్టీ అధ్యక్షులు యద్ల బేతాళుడు(రాజా) నేతృత్వంలో తొండంగి గ్రామం నుంచి శృంగవృక్షం, కొత్తపల్లి మీదుగా పిఇ చిన్నాయపాలెం గ్రామం వరకు 500 మందితో భారీ ప్రజా చైతన్య సైకిల్ యాత్ర కొనసాగించారు.

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నరహరశెట్టి.సూర్య ప్రకాష్ .రాశి, గాదె.గిరి, చీకట్ల.చక్రరావు, కామిరెడ్డి.సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత రేషన్ బియ్యం తక్షణం విడుదలచేయాలి

యానాం : దారిద్ర్యరేఖకు దిగువనున్న పేద ప్రజలకు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యాన్ని తక్షణం విడుదలచేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఉచిత బియ్యం పథకాన్ని నీరు గార్చేందుకు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరన్‌బేడి వైఖరివలన పేద ప్రజలకు ఉచిత బియ్యం అందని ద్రాక్షలా మారిందని దీనికి పూర్తిగా గవర్నర్ వైఖరే కారణం అని ఆరోపించారు. గతంలో ఉన్న గవర్నర్‌లు ఈ పథకాన్ని కొనసాగించారని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత లెఫ్టినెంట్ గవర్నర్‌గా కిరణ్‌బేడి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు వ్యతిరేకించేలా ఈ పథకాన్ని అడ్డంపెట్టుకొని కాలయాపన చేస్తున్నారన్నారు. ఉద్యోగులకు, ఉన్నత కుటుంబాలకు బియ్యం ఇవ్వడం కుదరదని చెప్పి గవర్నర్ ఇప్పటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా దానిని ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. అలా జరగనప్పుడు పేదలకు ఉచిత బియ్యాని పంపిణీ చేయకుండా అడ్డుకోవటం ఏమిటని మండిపడ్డారు.

గతంలో అనేక నెలలు బియ్యం ఇవ్వలేదని, ఈ ఏడాది జనవరి నెలలో బియ్యం ఇచ్చారని మిగిలిన నెలలకు ఇప్పటివరకు బియ్యం అందలేదన్నారు.

ప్రభుత్వానికి లెఫ్టినెంట్ గవర్నర్‌కు మధ్య ప్రత్యన్నయుద్ధంలో పేద ప్రజలకు పథకాలు అందకుండా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై సత్వరము చర్యలు చేపట్టి బియ్యం జారీకాని నెలలకు కూడా విడుదల చేసేలా చర్యలు చేపట్టాలని లేనియెడలా ప్రజలందరూ ఉకమ్ముడిగా పరిపాలనాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరి స్తున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఉచిత బియ్యాని విడుదలచేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.

# అనంతగిరిలో ఆధునిక భవనంకు శంకుస్థాపన



అనంతగిరి: గురువారం మండలకేంద్రం అనంతగిరిలో 90 లక్షల రుపాయలతో ఆధునిక భవనంనకు అరకువేలి శాసనసభ్యులు కిడారి సర్వేశ్వరరావు శంఖుస్తాపన చేసితిరి ఈ కార్యక్రమములో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి మొండిచేయి చూపించినా ముఖ్యమంత్రి నారాచంద్రంబాబు నాయుడు గిరిజనుల మీద ఉన్న ప్రేమతో రహదారులు, త్రాగునీరు, ట్రైకారు ఋణములు ఇస్తున్నారని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమమనకు రాష్ట్ర యస్టి సెల్ మెంబరు సీవేరిసోమా అనంతగిరి ఎమ్పీపీ గుజ్జెలపైడితల్లి, జిల్లపరిషత్ ఉపాద్యక్షుడు కొట్యాడ అప్పారావు, స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ బూరిజలక్ష్మి, అరకువేలి సీనియర్ నాయకులు శెట్టిఅప్పాలు, మండలపార్టీ అద్యక్షులు అంటిపర్తి బుచ్చిబాబు, కార్యదర్సి తడబరిక ఆనందరావు, జన్నిఅప్పారావు, జోగులు శిరగంరామునాయుడు ఇన్ చార్జి తహసీల్దార్ మురలీధర్, సర్వే యర్. శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ కృష్ణారావు, భీంపోలుశివ పాల్గొన్నారు

# 49వ వార్డులో తెదేపా సైకిల్ యాత్ర



గాజువాక: జీవీయంసీ 49వవార్డులో గురువారం పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు సైకిల్ యాత్ర చేపట్టారు. కేంద్రప్రభుత్వం ఏపీకివ్యతిరేకంగా చేపడుతున్న కార్యక్రామాలను ప్రజలకు వివరిస్తూ ఈ సైకిల్ యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పి.గణబాబు మాట్లాడుతూ కేంధ్రం రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని, ప్రత్యేకహెూదా, విశాఖకు రైల్వే జోన్ ఏర్పాటులో సానుకూలంగా ఉంటూ ఆకస్మఖంగా, ఇప్పుడూ ప్రత్యేకహెూదా ప్రకటించకుండా ఏపీ కి తీరని అన్యాయం చేసిందని ఆందోళన వ్యక్తం చేసారు. కేంద్రం మెడలు వంచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధర్మపోరాట దీక్షలు చేపడుతున్నారని అన్నారు. ప్రతిపక్షపార్టీ అయిన వైకాపా కేంద్రంలో సఖ్యతగా ఉండి బయటమాత్రం భాజాపాను తిడుతున్నట్లు నాటకం ఆడుతుందని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ప్రజలు తెదేపావైపే ఉన్నారని, రానున్న కాలంలో వైకాపాకు, భాజపాకు తగిన బుద్ది చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మజ్జి మాలినాయుడు, కాకిపోలిరెడ్డి, జోజిబాబు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పుదుచ్చేరి బయలుదేరి వెళ్ళిన పరిపాలనాధికారి

యానాం : ప్రభుత్వ ఆదేశాలమేరకు యానాం పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు పుదుచ్చేరి బయలుదేరి వెళ్ళారు. గురువారం మధ్యాహ్నం యానాం నుండి రోడ్డుమార్గంగా వైజాగ్ చేరుకొని అక్కడ నుండి విమానంలో చెన్నై విమానాశ్రయానికి చేరుకొన్నారు. అక్కడ నుండి రొడ్డు మార్గంగా పుదుచ్చేరి చేరుకొని ప్రభుత్వ అతిధిగృహంలో బసచేసి శుక్రవారం ప్రభుత్వ సమావేశాలలో పాల్గొననున్నట్లు తెలిసింది. ప్రభుత్వ సమావేశాలు ముగిసిన తరువాత సోమవారం యానాం చేరుకొనున్నట్లు తెలిపారు.

## కేన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు

పెద్దాపురం : ప్రజల జీవన విధానంలో వస్తున్న మార్పులు, ఆహారపు అలవాట్లు, కాలుష్య వాతావరణ, వ్యాయామ విద్య లేకపోవడం వంటి మార్పుల వలన కేన్సర్ వ్యాధి రావడానికి ప్రధాన కారణమని, శిక్షకురాలు తుమ్మల సత్యలావణ్య అన్నారు. పట్టణానికి చెందిన స్వయం శక్తి సంఘ సభ్యులకు ఈ నెల ఒకటవ తేదీ నుండి వారం రోజులపాటు ఎంటిఆర్ విశ్వవిద్యాలయం, మెప్మా ఆధ్వర్యంలో రొమ్ము, గర్భకోశ కేన్సర్ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కేన్సర్ విషయంలో అలసత్వం వహించకుండా వైద్య సరీక్షలు చేయించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో టిపిఆర్వో కె. శైలజ దుర్గాభవానీ, నాగమణి, వెంకట లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మక కార్యక్రమాలతో మనసు ప్రశాంతత

గాజువాక: ఆధ్యాత్మక కార్యక్రమాలను చేపట్టడం వలన మనసు ప్రశాంతత చేకూరుతుందని శ్రీశ్రీశ్రీ షిరిడీసాయి ఆలయ ట్రస్టు సభ్యులు, జీవీయంసీ 49వ వార్డు తెదేపా ఉపాధ్యక్షులు మజ్జిమాలినాయుడు పేర్కొన్నారు. గురువారం వార్డులోని గుడివాద అప్పన్న కాలనీలో శ్రీశ్రీశ్రీ షిరిడీ సాయి ఆలయంలో ఘనంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాలినాయుడు మాట్లాడుతూ అన్నసమారాధనలో భాగంగా నేడు గొలగాని సత్యం యొక్క ఆర్ధిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అలాగే ఆలయ సాంప్రదాయం ప్రకారం గొలగాని సత్యంనకు శాలువ కప్పి, పూలమాలతో సత్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న పెళ్లి కానుక గొప్ప వరం ఎంపిపి సుకల రమణమ్మ



నర్సీపట్నం: చంద్రన్న పెళ్లి కానుక అవసరమని నర్సీపట్నం ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. గురువారం నర్సీపట్నం మండలం మెట్టపాలెం గ్రామంలో మన గ్రామం మన విశాఖ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి సిహెచ్.మహాలక్ష్మితో కలిసి గ్రామంలో తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన గ్రామసభలో ఎంపిపి మాట్లాడుతూ చంద్రన్న పెళ్లి కానుక గొప్ప వరమన్నారు. దానిపై అవగాహన చేసుకొని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రత్యేకాధికారి సిహెచ్.మహాలక్ష్మి మాట్లాడుతూ సమస్యలు గుర్తించి వాటి పరిష్కారం కోసం మన గ్రామం మన విశాఖ కార్యక్రమమన్నారు. వేసవి దృష్ట్యా గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జయమాధవి, వివిధ శాఖల అధికారులు, టీడీపీ సీనియర్ నాయకులు సుకల అప్పలనాయుడు పాల్గొన్నారు.

## 5 నుంచి వేసవి శిక్షణా శిభిరం ప్రారంభం దాడి జయవీర్



అనకాపల్లి: ఈనెల 5 నుండి వేసవి క్రీడా శిక్షణా శిభిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఖో ఖో సంఘం అధ్యక్షులు, గౌరీ వ్యాయమా సంఘం అద్యక్షులు దాడి జయవీర్ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. గౌరీ వ్యాయమా సంఘం ఆవరణలో ఈనెల 5 నుంచి 31 వతేదీ వరకు విద్యార్థులకు వేసవీ క్రీడా శిక్షణా శిభిరం ప్రారంభించడం జరుగుతుందన్నారు. జీవిఎంసీ జిల్లా ఓలింపిగ్ అసోషియేషన్ సంయుక్తంగా ఈ శిభిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు ఆదార్ కార్డు జెరాక్స్ ఫోటోతో తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు.


## ధృవపత్రాలతో నాట్య విద్యార్దినిలు



అనకాపల్లి: స్దానిక వివి రమణ రైతు భారతీలో నిరాటంకంగా నృత్య ప్రదర్సన ఇచ్చిన 54 మంది నాట్య కళాకారిణీలను హర్షిణి సంస్థ దృవపత్రాలు అందజేసి, సత్కరించింది. ముఖ్య అతిధిలుగా డాక్టర్ కాండ్రేగుల విష్ణుమూర్తి, డాక్టర్ కాండ్రేగుల సత్యవతి, ముఖ్య అతిథులుగా పాల్గొని అనకాపల్లికి చెందిన ఈ విద్యార్థులను సత్కరించారు. విశాఖపట్నం నాట్య నిరాజనం కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్సించిన విద్యార్థునులు అభినందనీయులని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వివి రమణ రైతు భారతిలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహ నిర్మూలన కమిటీలను బలోపేతం చేయండి

### - రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సభ్యుడు వి. గాంధీబాబు




పెద్దాపురం : గ్రామీణ బాల్య వివాహ నిర్మూలన కమిటీలను బలోపేతం చేయడం సంబంధిత అధికారులపై ఉందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సభ్యుడు వి. గాంధీబాబు తెలిపారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం సమావేశ హాలునందు మహిళా శిశు సంక్షేమశాఖ ఏర్పాటుచేసిన బాల్య వివాహాల నిర్మూలన అధికారుల సమీక్షా సామవేశం ఆర్డీఓ వి. విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ సభ్యుడు వి. గాంధీబాబు మాట్లాడుతూ బాల్య వివాహ నిరోదక చట్టం 2006 ప్రకారం కొన్ని ముఖ్యమైన నియమనిబంధనలు ప్రవేశపెట్టిందని తెలిపారు. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, డివిజన్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయిలో తహశీల్దార్లు, సిఎంపిఒలు, గ్రామస్థాయిలో సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, విఆర్వోలు, స్కూల్ టీచర్లు, అంగన్‌వాడీ వర్కర్సు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధుల ఉంటారని చెప్పారు. 0 నుంచి 18 సంవత్సరాలు వయస్సు గలవారికి వివాహం చేయరాదని చట్టం చెపుతుందని దీనిని అతిక్రమించినవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. బాల్యవివాహం జరిపిన రెండు సంవత్సరాల వరకు ఫిర్యాదు ద్వారా కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ చట్టాని కట్టుదిట్టంగా అమలుచేయడానికి కమీషన్ చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో డిఎస్‌పి చిలకా వెంకటరామారావు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి సిహెచ్ వెంకటరమణ, ఎపిడి మణమ్మ, డివిజన్‌లోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, సిడిపిఓలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ళపట్టాలు మంజూరుచేయాలి

### డిఎంకె కన్వీనర్ భాష డిమాండ్

యానాం : బడుగు బలహీన వర్గాల ప్రజలకు తక్షణం ఇళ్ళ పట్టాలు మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిఎంకె కన్వీనర్ ఎస్‌ఎంటి భాష డిమాండ్ చేశారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు గత మూడు శాసనసభ ఎన్నికలలో పేద ప్రజలకు ఇళ్ళ పట్టాలు మంజూరచేస్తానని ఎన్నికల హామీలు ఇస్తున్నారని గత పదిహేను సంవత్సరాలుగా పేదలకు పట్టాలు మంజూరు చేయడంలో పూర్తిగ విఫలమవుతున్నారన్నారు. పేదలకు వసతి సౌకర్యం కల్పించలేని ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడం తగదన్నారు. ప్రభుత్వ భూములను ఎక్వైరిచేసి పట్టాలను మంజూరుచేయాలని లేని యెడలా దీనిపై ఆందోళన చేపడతామన్నారు. అలాగే ఏళ్ళ తరబడి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను తక్షణం భర్తీచేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ బడులను మూసి వేసేందుకు పోస్టులు భర్తీచేయడంలేదని కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహించడానికే ప్రభుత్వం ఈ దిశగా పనిచేస్తుందని ఆరోపించారు. పారా టీచర్లను వచ్చే యేడాది నుండి భర్తీచేస్తే దీనిపై న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

# అకాల వర్షాల వలన దెబ్బ తిన్న ప్రాంతాలను సందర్శించిన

### పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కంభంపాటి హరిబాబు



విశాఖపట్నం : గురువారం విశాఖపట్నం నగర పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కంభంపాటి హరిబాబు జీవీఎంసీ కమీషనర్ హరినారాయణ, జీవీఎంసీ సిబ్బందితో కలిసి అకాల వర్షాల వలన దెబ్బ తిన్న 19 వ డివిజన్ లోని ఊటగెడ్డ ప్రాంతంలోని ఇళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా బాధితులు వర్షం వలన జరిగిన నష్టాన్ని వారికి వివరించారు. దెబ్బ తిన్న ఇల్లు, డ్రైనేజీ తదితర ప్రాంతాలను పరిశీలించిన వారు సమస్య పునరావృతమవకుండా చేపట్టవలసిన చర్యల గూర్చి మునిసిపల్ కమీషనర్, అధికారులకు సూచనలు చేసారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతూ సమస్య పునరావృతమవకుండా ఉండటానికి గెడ్డలలో ఉన్న అడ్డంకులను తొలగించటంతో పాటు, గెడ్డలు, డ్రైన్లు బలోపేతానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే బాధితులకు తక్షణ సహాయం అందించటంతో పాటు భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతమవ కుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాగరాధ్యక్షులు వీ నాగేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ రావు, నగర ప్రధాన కార్యదర్శి కేశవకాంత్, విశాఖ పార్లమెంట్ కన్వీనర్ నాయుడు, నగర కార్యదర్శి దామోదర్ యాదవ్, దీపికా, అసెంబ్లీ కన్వీనర్ శ్రీరామ్మూర్తి, డివిజన్ ప్రెసిడెంట్ బాబురావు, షేక్ దర్గా తదితరులు పాల్గొన్నారు.

# హెూదాపై ఢిల్లీ స్థాయిలో పోరాడాలి నిరసన తెలిపిన కెజీహెచ్ వైద్యులు

విశాఖపట్నం : ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి రాజకీయ పక్షాలు ఢిల్లీ స్థాయిలో పోరాడాలని వక్తలు కోరారు. ప్రత్యేక హెూదా పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం కింగ్ జార్జి ఆసుపత్రి ఆవరణంలో వైద్య సిబ్బంది నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కెజీహెచ్ సూపరింటిండెంట్ అర్జున్ మాట్లాడుతూ ప్రత్యేక హెూదా పోరాటంలో తమవంతు బాధ్యతగా పాల్గొనడం జరుగుతుందన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక హెూదా వస్తేనే సాధ్యపడుతుందన్నారు. ప్రజలు చైతన్యవంతులు కావాలని విద్యార్థులందరూ ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. తద్వారానే రాష్ట్ర సమస్యలపై గళం వినిపించాలన్నారు. ప్రత్యేక హెూదాతో పరిశ్రమలు వస్తాయన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కె. మురళీకృష్ణ, జిఎస్ స్వామి ఆర్‌ఎంఒ డాక్టర్ బంగారయ్య, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హెూదా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జివి నారాయణరావు పాల్గొన్నారు.

# రావులపాలెంలో హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్




రావులపాలెం : కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో పచ్చని పంట పొలాల మధ్య హెలికాప్టర్ ల్యాండింగ్ అయిన సంఘటన గురువారం చోటు చేసుకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక కెఎస్ఆర్ కాంప్లెక్స్ వద్ద నారాయణ కాలేజ్‌లో వాతావరణం అనుకూలించకపోవడంతో పైలెట్ చాకచక్యంగా పంట పొలాల్లో ల్యాండింగ్ చేసారు. రాజమండ్రి నుండి బయలుదేరి గాడిమొగ సమీపంలో గల ఓఎన్‌జిసి రిగ్ వద్దకు వెళుతుండగా వాతావరణం అనుకూలించక పోవడంతో పైలెట్ అత్యవసరంగా ల్యాండింగ్ చేసారని, హెలికాప్టరులో ఇద్దరు పైలెట్లు నలుగురు ఇంజనీర్లు ఉన్నారు. ప్రత్యేక ప్రదేశంలో ల్యాండ్ కావలసిన హెలిక్టాపర్ పంట పొలాల మధ్య ల్యాండింగ్ కావడంతో స్థానికులు ఆశర్చర్యానికి గురయ్యారు. వివరాల్లోకి వెళితే రాజమండ్రి ఓఎన్‌జిసికి చెందిన హెలికాప్టర్ సముద్రతీరంలో రిగ్‌లను పర్యవేక్షించి తిరిగి ప్రయాణంలో రావులపాలెం మీదుగా వెళ్ళవలసి ఉంది. రావులపాలెం వచ్చే సరికి వాతావరణం అనుకూలించక ఆకాశంలో చక్కర్లు కొడుతూ తిరుగుతూ ఉన్నతాధికారుల ఆదేశాలతో హెలికాప్టరును క్రిందకు ల్యాండింగ్ చేసినట్లు పైలెట్ తెలిపారు. హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న నలుగురు ఇంజనీర్లు, ఇద్దరు పైలెట్లు ఊపిరి పీల్చుకున్నారు.

సంఘటనా స్థలానికి చేరుకున్న సిఐ బొక్కా పెద్దిరాజు, ఎస్సై సిహెచ్ విద్యాసాగర్‌లు హెలికాప్టర్ సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతో చుట్టు ప్రక్కల ప్రజలు హెలికాప్టరును చూడడానికి తండోపతండాలుగా వచ్చి తమ సెల్‌ఫోన్లలో హెలికాప్టరును బందించుకున్నారు. ఏదేమైనా ఘోర ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. కొద్దిసేపటికి వాతావరణం అనుకూలించడంతో పోలీస్ సిబ్బంది సహాయంతో రాజమండ్రి వెళ్ళింది.

## బాబూ.. ప్రాయశ్చిత్తం చేసుకో: అంబటి

అమరావతి: తిరుపతి వెంకన్న సాక్షిగా సీఎం చంద్రబాబు మరోసారి అబద్ధాలు చెప్పారని, దీనికి ఆయన తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు హెచ్చరించారు. చంద్రబాబు చేసిన తప్పులకు ప్రాయశ్చిత్తం చేసుకోకుండా గొంతు చించుకుంటే ప్రజలు నమ్మబోరని తేల్చి చెప్పారు. ప్రత్యేక హోదాను సర్వనాశనం చేసినందుకు క్షమాపణ చెప్పకుండా మళ్లీ అసత్యాలు, అబద్ధాలు వల్లెవేస్తారా? అంటూ ధ్వజమెత్తారు. అంబటి హైదరాబాద్‌లోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రూ.కోట్ల ఖర్చుతో విజయవాడలో ధర్మపోరాట దీక్ష, తిరుపతిలో ధర్మపోరాట శంఖారావం సభలు పెట్టి చంద్రబాబు గొంతు చించుకుని అరిచినా సభికుల నుంచి స్పందన కరువైందన్నారు. ఆద్యంతం ఉత్తర కుమార ప్రగల్భాలే వినిపించాయే తప్ప కేంద్ర ప్రభుత్వాన్ని సవాల్ చేసే స్థితిలో చంద్రబాబు లేడన్న సంగతి స్పష్టమైందని చెప్పారు. ప్రత్యేక హోదా కోసం పోరాడుతున్న మా పార్టీ నేతలపై, నాపై చంద్రబాబు కేసులు పెట్టించారు. ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం. హోదా సాధనపై చంద్రబాబుకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే మాపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయించాలి. అని అంబటి అన్నారు.

# కశింకోట అండర్ డ్రైనేజీకి ఆరు కోట్లు

## రేషన్ డిపో తనిఖీ చేసిన పీలా



అనకాపల్లి: కశింకోట మండల కేంద్రమైన కశింకోట గ్రామంలో గురువారం సైకిల్ యాత్ర లో భాగంగా ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ రేషన్ డిపో తనిఖీ చేసారు. కస్పావీధిలో పర్యటిస్తూ , 8 వ నెంబరు డిపోని (చౌక దుకాణాన్నీ) ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సరుకుల పంపిణీ విధానాన్ని, సరుకుల నాణ్యతను పరిశీలించారు. కొలతల యంత్రాలను తనిఖీ చేసి, సరుకుల బరువులను తూకం పై తుచారు. మాట్లాడుతూ చౌక దుకాణాల లో నాణ్యత లోపించిన, తూకంలో తేడాలున్నా డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఆయన పూసర్లవీధి, పరిశీలించారు. గ్రామంలో ఉపాధి కూలీలతో మాట్లాడారు. కూలీ ఎంత ఇస్తున్నారో అడిగితెలుసుకున్నారు. కశింకోట గ్రామానికి అండర్ డ్రైనేజీ ఏర్పాటుకు ఆరు కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. వేసవి కాలంలోకూలీలకు త్రాగునీరు మజ్జిగ ఇవ్వాలని ఈ సందర్భంగా అధికార్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్, సిదిరెడ్డి శ్రీనివాసరావు, పెద్దఎత్తున కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.



*సుజాతానగర్‌లో గురువారం సుజాతానగర్ సాయిబాబా భజన మండలి గౌరవ అధ్యక్షులు, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబును భజన మండలి సభ్యులంతా సాదరంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోపి, సీతారామ్‌తోపాటు పెద్ద ఎత్తున భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.*

## *మోదీ హామీల్లో 18శాతం కూడా అమలు కాలేదు*

**బోండా ఉమామహేశ్వరరావు**

అమరావతి: గత ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చాక రైతులకు ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తానని చెప్పిన ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా ఇచ్చిన హామీల్లో 18 శాతం కూడా అమలు చేయలేదని తెదేపా ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెదేపా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. భాజపా ఎంపీ జీవీఎల్ నరసింహారావు రాష్ట్రానికి నిధులు ఇచ్చామని చెబుతున్నారని, ఎప్పుడు, ఎలా ఇచ్చారో చెప్పాలన్నారు. ఆచరణ సాధ్యం కాని స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏ రాష్ట్రానికైనా ఇప్పటి వరకు పెట్టిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. భాజపా నాయకులు ఎవరికైనా ప్రజల్లోకి, బ్యాంకులకు వెళ్లే దమ్ముందా....భాజపా విధానాల వల్ల సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కర్ణాటక లో తెలుగువారు భాజపా కు ఓట్లు వెయ్యరన్నారు. గాలి జనార్దన్ రెడ్డి సీబీఐ కేసులను నిర్వీర్యం చేస్తూ, రాష్ట్రంలో జగన్ కు మద్దతు ఇస్తూ అవినీతిపరుల్ని భాజపా పెంచి పోషిస్తోందని మండిపడ్డారు. భాజపా నాయకులు తలకిందులుగా తపస్సు చేసినా, భాజపా ముసుగులో ఉన్న వైకాపా, జనసేన ఎవరెన్ని కుట్రలు చేసిన 2019 ఎన్నికలలో తెదేపా ప్రభంజనాన్ని అడ్డుకోలేరన్నారు.

## ఆధార్ కోసం ప్రపంచ బ్యాంకుకు బిల్‌గేట్స్ విరాళం....

వాషింగ్టన్: భారత ప్రతిష్టాత్మక బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థ ఆధార్‌పై మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ప్రశంసల వర్షం కురిపించారు. ఆధార్ టెక్నాలజీ అద్భుతమనీ... మిగతా దేశాల్లో కూడా దీనిని అమలు చేయాలని కోరుతూ ప్రపంచ బ్యాంకుకు బిల్ మిలిండా గేట్స్ ఫౌండేషన్ తరపున విరాళం ఇస్తున్నట్టు ప్రకటించారు. ఆధార్ రూపకర్త, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నందన్ నీలేకనీ ఈ ప్రాజెక్టు విషయంలో ప్రపంచ బ్యాంకుకు సహాయం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత ఆధార్ టెక్నాలజీని ఇతర దేశాలు అనుసరించదగ్గ విషయమేనా అన్న ప్రశ్నకు ఆయన నిస్సందేహంగా అని సమాధానం చెప్పారు. ప్రాథమిక గుర్తింపుపత్రం ఆధార్ వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని గేట్స్ పేర్కొన్నారు. దాదాపు 100 కోట్లకు పైగా ప్రజలు ఆధార్ నమోదు చేసుకున్నారనీ... ప్రపంచంలోనే ఇది అతిపెద్ద బయోమెట్రిక్ ఐడీ వ్యవస్థ అని కితాబిచ్చారు.

పాలనలో నాణ్యత, ఆర్థిక అభివృద్ధితో పాటు ప్రజలను సాధికారత దిశగా నడిపించేందుకు ఆధార్ వంటి వ్యవస్థ తప్పనిసరి అని బిల్‌గేట్స్ స్పష్టం చేశారు. ఆధార్‌తో ప్రైవసీకి భంగం కలుగుతుందన్న ఆందోళన అవసరం లేదన్నారు. ఇది కేవలం ఓ బయో ఐడీ వెరిఫికేషన్ స్కీమ్ మాత్రమేనని బిల్‌గేట్స్ గుర్తుచేశారు.

# 'నా పేరు సూర్య'..... ఫస్ట్ రిపోర్ట్స్ అదిరిపోయాయి!



# రాజశేఖర్ విలన్‌గా



ప్రవీణ్ సత్తార్ తాజాగా ఉన్నది ఒకటే జిందగీ సినిమాతో ఆకట్టుకున్న రామ్ హీరోగా సినిమా చెయ్యబోతున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభం అయ్యింది. ఈ సినిమాలో ఒక సీనియర్ హీరో విలన్ గా నటిస్తున్నాడు. రామ్ తో హిట్ డైరెక్టర్ సీనియర్ హీరో రాజశేఖర్ హీరోగా తెరకెక్కిన పీయస్‌వీ గరుడవేగ సినిమాతో సూపర్ సక్సెస్ సాధించిన దర్శకుడు ప్రవీణ్ సత్తార్ తాజాగా ఉన్నది ఒకటే జిందగీ సినిమాతో ఆకట్టుకున్న రామ్ హీరోగా సినిమా చెయ్యబోతున్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభం అయ్యింది. స్రవంతి మూవీస్ మే 7 నుంచి జార్జియాలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్న ఈ సినిమా మే నెలాఖరు వరకు తొలి షెడ్యూల్ సాగుతుంది. ఆ తర్వాత స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, ఇటలీలోని కొన్ని ప్రదేశాలో చిత్రీకరణ జరుపుకుంటుంది. శ్రీ స్రవంతి మూవీస్ సంస్థ ఈ సినిమాను నిర్మించబోతోంది. రామ్ సరసన మాళవిక శర్మ ఈ సినిమాలో హీరోయిన్ గా నటించబోతోంది. ప్రస్తుతం ఈ హీరోయిన్ రవితేజ సరసన నేల టికెట్ సినిమాలో నటిస్తోంది. ఒక సినిమా విడుదల కాకముందే మరో సినిమాలో ఛాన్స్ కొట్టేసింది ఈ హీరోయిన్. రామ్ సినిమాలో తన పాత్ర నచ్చడంతో వెంటనే ఓకె చెప్పేసిందట ఈ హీరోయిన్. రాజశేఖర్ విలన్ గా ఈ సినిమాలో రాజశేఖర్ విలన్‌గా నటిస్తున్నారట. డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు అడగడంతో రాజశేఖర్ వెంటనే ఒప్పుకోవడం జరిగిందని సమాచారం. గతంలో కొన్ని సినిమాల్లో విలన్ పాత్రలు అవకాశాలు వచ్చినా రాజశేఖర్ చెయ్యలేదు. కాని ఈ సినిమా చెయ్యడం విశేషం.

## 2019 తర్వాత దేశంలో మీకేం పని లేదు..!

### ప్రధాని మోదీని ఎద్దేవాచేసిన ప్రకాష్‌రాజ్

సింధనూరు : ప్రధాని మోదీ గారూ..! 2019 తర్వాత దేశంలో మీకు అంతగా పనేం ఉండదు. కర్ణాటక వచ్చేస్తే మా వాళ్ల కూర్చోబెట్టి కన్నడ భాష నేర్పిస్తారు. ఏమిటండీ.. ఎన్నికల ప్రచార సభల్లో మీ కన్నడ ప్రసంగం..! అని సినీనటుడు, సాహితీవేత్త ప్రకాష్‌రాజ్ ఎద్దేవా చేశారు. ఎన్నికల నేపథ్యంలో సింధనూరులో దళిత, ప్రగతిపర సంఘాలు ప్రజాస్వామ్య రక్షణ కోసం పేరిట బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నాలుగైదు సభల్లో మోదీ మాట్లాడిన కన్నడ ప్రసంగాన్ని అనుకరించి చూపించారు. ఏమిటండీ ఈ భాష కాయగూరలు అమ్మినట్లు అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. దీంతో స్థానిక ఎస్.ఎన్.ప్రాంగణం చప్పట్లతో మార్మోగింది.

ఏ పార్టీ వ్యక్తిని కాను: నాకేం భయంలేదు.ఈ భాజపావాళ్లు నన్నేమీ చేయలేరు. నేను ఏ పార్టీ వ్యక్తిని కాను అని ఇదే సభలో ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రకాష్‌రాజ్ స్పష్టంచేశారు. భాజపా నాయకులు తమది ప్రభంజనమని చెబుతూ.. సునామీ, ప్రళయాలతో పోల్చుకుంటున్నారు. సునామీలు దేశానికేమైనా మంచివా? అని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ ప్రసంగంతో పోటీ పడుతున్న మోదీని ప్రకాష్ తీవ్రంగా విమర్శించారు. రాహుల్ వయసెంత..మీ వయసెంత మోదీజీ.. సిగ్గుగా లేదా అని అన్నారు. ఈ నెల 15న కర్ణాటక ఎన్నికల ఫలితాలే చెబుతాయి. ఇక్కడ మీ ప్రతాపం ఎంతుందో? ఇక్కడి నుంచే భాజపా పతనం ఆరంభమవుతుంది అని జోస్యం చెప్పారు.

## ట్రంప్ బండారం మళ్లీ బట్టబయలు!

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై పోర్న్‌స్టార్ స్టార్మీ డేనియల్స్ (అసలు పేరు స్టెఫానీ క్లిఫోర్డ్) చేస్తున్న ఆరోపణలు నిజమని తేలింది. డేనియల్స్‌తో శారీరక సంబంధం కొనసాగించిన కారణంగా ట్రంప్ ఆమెకు నగదు చెల్లించారని న్యూయార్క్ మాజీ మేయర్ రుడీ గిలియాని వెల్లడించారు. అయితే తొలుత ట్రంప్ తన లాయర్ మైఖేల్ కోహెన్ వద్ద నుంచి పోర్న్ స్టార్‌కు 1,30,000 డాలర్లు చెల్లించినట్లు బుధవారం గిలియాని తెలిపారు.

ఇటీవల ట్రంప్ న్యాయనిపుణుల బృందంలో రుడీ గిలియాని చేరిన విషయం తెలిసిందే. ఆయన తాజాగా ఫాక్స్ న్యూస్ మీడియాతో మాట్లాడుతూ.. నవంబర్ 2016 అధ్యక్ష ఎన్నికలకు కొన్ని రోజుల ముందు డీల్ కుదిరింది. అయితే ట్రంప్ తన వద్ద చాలాకాలం నుంచి పనిచేస్తున్న లాయర్ మైఖేల్ కోహెన్ వద్ద నుంచి పోర్న్‌స్టార్ స్టార్మీ డేనియల్స్‌కు ఒప్పందం చేసుకున్న నగదును ఇప్పించారు. ఆపై కొన్ని నెలల తర్వాత ట్రంప్ ఆ నగదును కోహెన్‌కు ఇచ్చి వేశారు.

# చంద్రబాబు నమ్మకద్రోహి

## అన్ని రంగాలలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం.. పాదయాత్రలో ధ్వజమెత్తిన విజయ సాయి రెడ్డి






గాజువాక: అమలుకాని హామీలనిచ్చి ఏపీ ప్రజలకుడా నమ్మక ద్రోహం చేసిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని పార్లమెంటు సభ్యుడు, ,వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయశాయిరెడ్డి చంద్రబాబునాయుడుపై ధ్వజమెత్తారు. గురువారం రాష్ట్ర ప్రతిపక్షనేత వైయస్‌జగన్ చేపట్టిన ప్రజాసంకల్ప యాత్రకు సంఘీభావంగా విశాఖపట్నంలో చేపట్టిన పాదయాత్ర రెండోరోజుకు చేరింది. ఉదయం గాజువాక కణితిరోడ్డు నుంచి ప్రారంభమై వార్డులలో పాదయాత్ర కొనసాగింది. అనంతరం సాయంత్రం 4గం.కు జింకు గేట్ వద్దనుంచి ప్రారంభమై పశ్చిమ నియోజకవర్గంలోని జీవీఎంసీ 49వ వార్డుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రకాష్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేరుపెట్టుకొని తెలుగు ప్రజలకు ద్రోహం చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని, ఎన్నికల హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రజలకు జన రంజక మైన పాలన అందించాలనే లక్ష్యంతో తమ పార్టీ అధ్యక్షులు యువ నేత వైఎస్ జగన్మోహన రెడ్డి నవరత్నాలు ప్రకటించిన సంగతి విదితమే అన్నారు. నవరత్నాలకు మరింత పదును పెట్టాలనే లక్ష్యంతో ప్రజల నుండి సూచనలు సలహాలు సేకరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న సంగతి తెలిసిందే అన్నారు. యువ నేత పాదయాత్రకు సంఘీభావంగా తాను నగరంలో పాదయాత్ర చేపడుతున్నాను అన్నారు. నగరంలో పార్టీని పటిష్ట పరచడంతో పాటు నవరత్నాలను ప్రజలకు వివరించడం లక్ష్యంగా పాదయాత్ర గాజువాక జగ్గు జంక్షన్ నుండి వుడా కోలనీ నేల్లీముక్కు, నడుపూరు దయాళ్ నగర్ మీదుగా నాగిరెడ్డి ఇంటికీ చేరుకుని అక్కడ మద్యాహ్నం విరామం తీసుకున్నారు. రానున్న ఎన్నికలలో చంద్రబాబునాయుడుకు ప్రజలు బుద్దిచెబుతారని జోస్యం చెప్పారు. ఏపీకి ప్రత్యేకహెూదా, విశాఖకు ప్రత్యేక రైల్వే జోన్ తేవడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. విజయ సాయి రెడ్డి వెంట విశాథ నగర పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మళ్ల విజయ ప్రసాద్, విశాఖపట్నం, అనకాపల్లి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు తైనాల విజయకుమార్, గుడివాడ అమర్నాథ్, వరుదు కల్యాణి , రాష్ట్ర బిసి విభాగం అద్యక్షుడు జంగా కృష్ణ మూర్తి, గాజువాక నియోజక వర్గ సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి, సమన్వయకర్తలు పసుపులేటి ఉషాకిరణ్, రామ కృష్ణారెడ్డి, అదీఫరాజు, పార్టీ నాయకులు పక్కి వాకర్, రవి రెడ్డి, రామన్నపాత్రుడు , శ్రీనివాస్ గౌడ్, పూర్ణ శర్మా తదితరులు పాల్గొన్నారు. వేలాది మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు వెంట రాగా హుషారుగా విజయ సాయి రెడ్డి తన సంఘీభావ యాత్రను కొనసాగించారు.





మాజీ మంత్రి వైకాపా నేత బొత్ససత్యన్నారాయణ మాట్లాడుతూ కేంద్రంతో పొత్తు పేరుతో తన స్వలాభంకోసమే పనిచేసుకున్నారని విమర్శించారు. వైయస్‌జగన్ ప్రజాసంకల్పయాత్రకు మద్దతుగా చేపట్టిన సంఘీభావ యాత్రకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని ఇది వైకాపా ప్రజాపోరాటానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని, రానున్న ఎన్నికలలో వైకాపా విజయానికి కృషి చేయాలని కోరారు.

## గ్రీన్ క్రికెట్‌కి శ్రీకారం చుట్టనున్న బీసీసీఐ!




ముంబై: భారత్‌లో తర్వాత గ్రీన్ క్రికెటింగ్‌ను ప్రారంభించేందుకు బీసీసీఐ సిద్ధమవుతోంది. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రొగ్రామ్(యూఎన్‌ఈపీ)తో కలిసి ఇండియాలో జరిగిన ప్రతీ క్రికెట్ మ్యాచ్‌లో పర్యావరణానికి హాని జరుగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోనుంది. ఇప్పటికే లండన్‌లోని ఓవెల్ స్టేడియంలో ఈ విధానం అమలులో ఉంది. త్వరలో భారత్‌లోని అన్ని ప్రాంతాల్లో దీన్ని అమలులోకి తెచ్చేందుకు బీసీసీఐ అడుగులు వేస్తోంది. మూడు ఆర్‌లు(రెడ్యూస్, రీయూస్, రీసైకిల్) కాన్సెప్ట్‌ని దేశవ్యాప్తంగా ఉన్న స్టేడియంలలో అమలు చేయనుంది. తాజా లెక్కల ప్రకారం మ్యాచ్‌లు జరిగినప్పుడు ప్లాస్టిక్ బాటిల్లు, డిస్పోజల్స్, క్యాపులు, పోస్టర్లు, ప్లకార్డుల రూపంలో దాదాపు మూడు నుంచి నాలుగున్నర టన్నుల ప్లాస్టిక్ వ్యర్థం బయటకొస్తుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో భాగంగా బెంగళూరు, కోల్‌కతాలో జరిగే మ్యాచుల్లో మాత్రమే ప్లాస్టిక్ వ్యర్థం బయటకు రావడం లేదు. దీంతో బీసీసీఐ యూనియన్ ఎన్విరాన్మెంట్ మినిస్ట్రీ, యూఎన్‌ఈపీ కలిసి కొన్ని ఒప్పందాలు చేసుకుంది. ప్రస్తుతం ప్లాస్టిక్ నివారణపై వీరు చర్చలు జరుపుతున్నారు. దీనిపై యూఎన్‌ఈపీ ఇండియా అధ్యక్షుడు అతుల్ బగాయ్ మాట్లాడుతూ.. క్రికెట్ ఇండియాలో ఒక మతం. ఇంక ఐపీఎల్ మ్యాచ్‌లు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులు వీక్షిస్తారు. ఇక్కడ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తే.. తద్వారా పర్యావరణ రక్షణపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన తీసుకురావొచ్చు అని తెలిపారు. కాగా ఇండోర్ హోల్కర్ స్టేడియం వేదికగా ఈ జరిగే నాలుగు మ్యాచుల్లో ఈ గ్రీన్ క్రికెటింగ్ ప్రొగ్రామ్ ప్రారంభం కానుంది. మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో జరిగే నాలుగు ఐపీఎల్ మ్యాచుల్లో ఈ విధానం అమలులోకి తీసుకురానున్నారు.

## నష్టాలతో ముగిసిన మార్కెట్లు

ముంబయి: స్టాక్ మార్కెట్లు ఇవాళ నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా బలహీన సంకేతాలతో పాటు అమెరికా-చైనా వాణిజ్య చర్చల నేపథ్యంలో సూచీలు నష్టపోయాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన మార్కెట్లు నెమ్మదిగా నష్టాల్లోకి వెళ్లాయి. నిఫ్టీ 10,700పాయింట్ల దిగువకు పడిపోయింది. ఉదయం సెన్సెక్స్ 4.36 పాయింట్ల నష్టంతో, నిఫ్టీ 6.10 పాయింట్ల నష్టంతో ప్రారంభమయ్యాయి. చివరకు బీఎస్‌ఈ సెన్సెక్స్ 73.28 పాయింట్ల నష్టంతో 35,103.14 పాయింట్ల వద్ద ముగిసింది.

### లార్డ్స్ మైదానంలో జరగనున్న మ్యాచ్‌కు

## భారత్ నుండి హార్దిక్ పాండ్యా, దినేశ్ కార్తీక్‌ల ఎన్నిక

న్యూఢిల్లీ: టీమిండియా ఆటగాళ్లు దినేశ్ కార్తీక్, హార్దిక్ పాండ్యాలకు ఐసీసీ గుడ్ న్యూస్ చెప్పింది. ఈ నెల 31న ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో జరగనున్న ఏకైక టీ20 మ్యాచ్‌లో విండీస్- ఐసీసీ వరల్డ్ ఎలెవన్ జట్లు పోటీపడనున్నాయి. ఇందులో భాగంగా ఎంపిక చేసిన వరల్డ్ ఎలెవన్ జట్టులోకి భారత్ నుంచి దినేశ్ కార్తీక్, హార్దిక్ పాండ్యాలకు చోటు కల్పించినట్టు ఐసీసీ తెలిపింది. దినేశ్ కార్తీక్, పాండ్యాలతోపాటు షాహిద్ అఫ్రిది, షోయబ్ మాలిక్, షకీబల్ హసన్, తమీమ్ ఇక్బాల్, థిసారా పెరేరా, రషీద్ ఖాన్‌లు ఉన్నారు. అంటిగ్వాలోని సర్ వివియన్ రిచర్డ్స్ స్టేడియం, అంగ్విల్లాలోని రొనాల్డ్ వెబ్‌స్టర్ పార్క్, డొమినికాలోని విండ్‌సోర్ పార్క్, బ్రిటిష్ వర్జిన్ ఐలండ్స్‌లోని ఏవో షిర్లీ రిక్రియేషన్ గ్రౌండ్, సెయింట్ మార్టెన్‌లోని కరీబ్ లుంబెర్ బాల్ పార్క్‌లను పునర్నిర్మించేందుకు నిధుల సేకరణ కోసం ఈ మ్యాచ్ నిర్వహిస్తున్నారు.

గతేడాది సంభవించిన ఇర్మా, మారియా తుపానుల కారణంగా ఇవన్నీ దెబ్బ తిన్నాయి. ఈ మ్యాచ్‌కు కూడా టీ20 హోదా ఇవ్వాలని నిర్ణయించారు.

కాగా, గతేడాది అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన పాకిస్థాన్ ఆల్‌రౌండర్ షాహిద్ అఫ్రిది తిరిగి ఈ మ్యాచ్‌లో ఆడనుండడం విశేషం.




### ఎన్నికల ప్రక్రియపై ఇఆర్‌ఓ నుండి బిఎల్‌ఓ వరకు

# అవగాహన అవసరం

### వీడియో కాన్ఫరెన్స్‌లో స్పష్టంచేసిన ప్రధాన ఎన్నికల అధికారి ఆర్.పి. సిసోడియా



విశాఖపట్నం : ఎన్నిక నిబంధనలు, ఓటర్ల చేర్పులు, మార్పులు, తొలగింపులు తదితర ఎన్నికల ప్రక్రియపై ఎన్నికల రిటర్నింగు అధికారిరుల నుండి బూత్ స్థాయివరకు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆర్.పి. సిసోడియా అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెనవ్స్ ద్వారా సిఇఓ ఎన్నికల ప్రక్రియపై పవర్ పాయింట్ ద్వారా శిక్షణనిచ్చారు. ప్రజస్వామ్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైనది ఎన్నికలప్రక్రియ అని ఎన్నికల నిర్వహణపై ఇఆర్‌ఓ నుండి బిఎల్‌ఓ వరకూ వారి విధులపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఓటర్ల రివిజన్ కింద నమోదు, పూర్తి స్థాయి తొలగింపు, డూప్లికేషన్, తప్పుల సవరణ నిర్దేశిత ఫారాలలోనే ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారమే చేపట్టాలని అన్నారు. ఎలక్ట్రానికల్ రిజిస్ట్రేషన్ నందు ఐటి వినియోగంపై వివరించారు. ఓటర్ల జాబితా నిర్వహణలో సాధారణంగా జరిగే దోషాలను టెక్నాలజీ సాయంతో సరిదిద్దాలన్నారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ఇసిఐనెట్, సిఇఓ నెట్, ఇఆర్‌ఓనెట్, బిఎల్‌ఓ నెట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా డాటా బేస్‌ను సులువుగా నిర్వహించనచ్చునని అన్నారు. ఓటర్ల జాబితాలో బదిలీ ప్రక్రియను కూడా ఈనెట్‌ల ద్వారా చేపేట్టవచ్చునని అన్నారు. ఎన్నికల ప్రక్రియపై ఎలాంటి సందేహాలున్నా కేంద్ర, రాష్ట్ర, జిల్లా, స్థాయి కాంటాక్ట్ కేంద్రానికి టోల్ ఫ్రీ నెంబర్‌కు పోన్ నివత్తి చేసుకోచ్చునని అన్నారు.

ఈ సమావేశంలో ఇన్‌చార్జి కలెక్టర్ జి సృజన, డిఆర్‌ఓ చంద్రశేఖర్ రెడ్డి, నియోజకవర్గాల ఇఆర్‌ఓలు, సహాయకులు, ఎన్నికల డి.టి.లు తదితరులు హాజరైనారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⱪ Phone : 2564353, Fax : 0891-2569004 ⱪ e-mail: vijayabhanudaily@gmail.com

# విజయభాను సంపాదకీయం

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మన నగరాల్లో వాయు కాలుష్యం ఎంతగా ఉందో ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా నివేదికలో మరోసారి వెల్లడించింది. దీనికి మళ్ళా ఉలిక్కిపడాల్సిందేమీ లేదు. ఇప్పటికే అనేక నివేదికలు ఈ దుస్థితిని శాస్త్రీయ ఆధారాలతో వెల్లడించాయి. కోట్లాదిమందికి ఈ కాలుష్యం బాధ అనుభవమే. ఢిల్లీలో పొగమంచుతో ఊపిరాడక జనం ఇబ్బంది పడ్డ రోజులు ఇంకా ఎవరూ మరిచిపోలేదు. అయినా ఏమీ జరుగనట్టు, అంతా బాగున్నట్టు పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న దశలో ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక మరోసారి మన దుస్థితిని గుర్తు చేసింది. ప్రపంచంలోని అత్యంత వాయు కాలుష్యం గల ఇరువై నగరాలలో పద్నాలుగు మన దేశంలోనే ఉన్నాయి. ప్రధాని మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి అగ్రభాగాన నిలిచింది. 2.5 మైక్రో మీటర్ కన్నా తక్కువ (వెంట్రుక కన్నా సూక్ష్మం) పరిమాణం గల ప్రమాదకర రసాయన కణాలు గాలి ద్వారా ఊరిపితిత్తుల్లో ప్రవేశిస్తే ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. గుండెపోటు, ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసకోశ సంబంధ వ్యాధులు, న్యూమోనియా వంటి రోగాలు ఏవైనా రావచ్చు. అయినా పాలకులు పట్టించుకోకుండా కాలం వెళ్ళబుచ్చుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం ఒక్క రోజులో వచ్చిపడ్డది కాదు. పరిస్థితి కండ్ల ముందే దిగజారిపోతున్నా పట్టించుకోలేదు. దేశ వాణి జ్య కేంద్రమైన ముంబై నగరమైనా ప్రభుత్వ పెద్దల దృష్టిలోకి రాకుండా ఉంటుందా! ప్రధాని మోదీకి వారణాసి గురించి తెలువదనుకోవాలా? ఈ పెద్ద నగరాలే పాలకుల కండ్లకు ఆననప్పుడు ఇక మిగతా నగరాల పరిస్థితి ఊహించుకోవచ్చు. ప్రజల జీవించే హక్కును రాజ్యాంగం గుర్తిస్తున్నది. అయినా మహా నగరాలలోనే ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందడం లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన నివేదికలో కొన్ని ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలను కూడా ప్రస్తావించింది. ఉదాహరణకు మన దేశంలో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ప్రవేశ పెట్టిన విషయాన్ని పేర్కొంది. ఈ పథకం ద్వారా రెండేండ్లలో దారిద్ర్యరేఖ దిగువన ఉన్న మూడు కోట్ల డెబ్బయి లక్షల మహిళలకు ఉచిత ఎల్‌పీజీ కనెక్షన్ ఇచ్చినట్టు వివరించింది. 2020 నాటికి ఎనిమిది కోట్ల మందికి ఈ పథకాన్ని చేర్చనున్నట్టు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని వివరించింది. కానీ బహిరంగ కాలుష్యం నియంత్రణ విషయంలో మన దేశంలో చెప్పుకోదగిన కార్యాచరణ కనిపించడం లేదు. చైనాలో కూడా కొన్ని అత్యంత కాలుష్యభరితమైన నగరాలు ఉన్నాయి. అయితే అక్కడ స్వచ్ఛమైన గాలి అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని వెల్లడించింది. అయితే ప్రపంచాన్ని పీడిస్తున్న కాలుష్యంతో పోలిస్తే వివిధ దేశాలలో తీసుకుంటున్న చర్యలు ఏ మూలకూ సరిపోవు. అమెరికాలో నగరాలకు అత్యంత స్వచ్ఛమైనవిగా పేరున్నది. మూడవ ప్రపంచ దేశాలలోని నగరాలతో పోలిస్తే కొన్ని వందల రెట్లు స్వచ్ఛంగా ఉంటాయి. లండన్, బెర్లిన్ వంటి నగరాల కన్నా కొన్ని రెట్లు పరిశుద్ధమైన గాలి అమెరికా నగరాలలో ఉంటుందని నివేదికలు చెబుతున్నాయి. కానీ ఇటీవల అధ్యక్షుడు ట్రంప్ పర్యావరణానికి విఘాతం కలిగించే విధానాలను అమలు చేయడం పట్ల ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్యారిస్ ఒడంబడిక నుంచి వైదొలగాలని ఏ మాత్రం సంకోచం లేకుండా నిర్ణయించుకున్న ట్రంప్ అమెరికాలో పర్యావరణ పరిరక్షణ విధానాలన్నింటినీ మార్చి వేస్తున్నారు. ఇక నగరాలలో స్వచ్ఛగాలి అనేది పట్టింపు లేని విషయంగా మారింది.

ఒక్క నగరమో, గ్రామమో స్వచ్ఛమైన గాలిని కలిగి ఉండటమనేది సాధ్యం కాదు. ప్రభుత్వ విధానాలు, ప్రజల జీవన విధానం వంటి అనేక అంశాలు స్వచ్ఛమైన గాలి లభించడంతో ముడిపడి ఉంటాయి. ప్రభుత్వ పారిశ్రామిక విధానం కీలకమైన అంశం. పరిశ్రమలకు అనుమతి ఇచ్చినప్పుడే, కాలుష్య నియంత్రణ పట్ల కచ్చితంగా వ్యవహరించాలె. ఇప్పటికే కాలుష్యం వెలువరిస్తున్న సంస్థలపై కఠినంగా వ్యవహరించాలె. ఉదాహరణకు ఢిల్లీలో కాలుష్యానికి ఒక్క వాహనాలే కారణం కాదు. దేశవ్యాప్తంగా అడవులను కాపాడటానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలె. కాలుష్యాన్ని కలిగించని సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టాలె. శిలాజ ఇంధనాలను తగ్గించి విద్యుత్ వాహనాలను ప్రవేశపెట్టడం ఇందులో భాగమే. ప్రతి దేశం, ప్రతి ప్రాంతం అప్రమత్తమై తమ బాధ్యతలను గుర్తిస్తే తప్ప ఫలితం కనబడదు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన హరిత హారం చెప్పుకోదగిన పథకం. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో అమలు చేయడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. కొత్త పంచాయతీ రాజ్ చట్టంలో గ్రామ పంచాయతీలకు ఈ పర్యావరణ పరిరక్షణ ఉగ్రవాదాన్ని మించిన పెను ప్రమాదంగా ముందుకు వచ్చింది. ప్రభుత్వం, ప్రజలు కలిసికట్టుగా కృషి చేస్తేనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం.

## ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



గొలుగొండ : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి ఆర్.శ్రీనివాస్ అన్నారు. మండలంలో గురువారం గుండుపాల గ్రామంలో మన గ్రామం మన విశాఖ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు సబ్సిడి రుణాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గృహనిర్మాణాలు వేగవంతానికి అధికారులు కృషి చేయాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన చేపట్టేందుకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎంవి.సువర్ణరాజు, ఈఒపిఆర్‌డి త్రిమూర్తులు, సర్పంచ్ గుమ్మిడి రాధిక పాల్గొన్నారు.

## త్వరితగతిన పేదలకు ఇళ్ళ పట్టాలపై దృష్టి

విజయవాడ : కృష్ణా జిల్లాలో ఇప్పటికే 40వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసామని, మరో లక్ష మందికి పట్టాలు సిద్ధం చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. విజయవాడ ఇరిగేషన్ కార్యాలయ ఆవరణ రైతు శిక్షణా కేంద్రంలో జరిగిన 13 జిల్లాల జాయింట్ కలెక్టర్ల కోసం నిర్వహించిన భూ సేవ శిక్షణా కార్యక్రమంలో జలవనరుల శాఖా మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. జాయింట్ కలెక్టర్లు, రెవిన్యూ అధికారులు పేదలకు త్వరితగతిన ఇళ్ల పట్టాలు ఇవ్వడంపై దృష్టి పెట్టాలని మంత్రి కోరారు. జాయింట్ కలెక్టర్లతో సహా రెవిన్యూ సిబ్బంది అంతా కష్టపడబట్టే అమరావతి భూసమీకరణ, పోలవరం భూసేకరణ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు సాకరమయ్యాయని అన్నారు. ప్రభుత్వ, పోరంబోకు భూముల్లో దశాబ్దాలుగా ఇళ్లు కట్టుకుని ఉంటున్న పేదల భూముల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన 388 జీవో పై సామాన్యులకు అవగాహన కల్పించాలని అధికారులను మంత్రి కోరారు. సామాన్యులకు అర్థంకావడం కోసం ప్రభుత్వ జీవోలను తెలుగులో తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని మంత్రి రెవిన్యూ అధికారులను కోరారు. సాగునీటి ప్రాజెక్టులతోపాటు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు భూసేకరణలో చురుగ్గా పాల్గొంటున్న రెవెన్యూ అధికారులు, సిబ్బందికి మంత్రి ఉమ అభినందనలు తెలిపారు. ఈ శిక్షణ అవగాహన కార్యక్రమంలో CCLA అనిల్ చంద్ర పునేతా, కృష్ణా జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం, 13 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

### వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే

## తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయం

మైలవరం : రైతులకు సాగు ఖర్చులు తగ్గించి, వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. గురువారం నాడు మైలవరం మార్కెట్ యార్డులో జరిగిన గ్రామ భారత ప్రభుత్వ స్వరాజ్య అభియాన్ - కిసాన్ కళ్యాణ్ కార్యశాల లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ పథకాలను ఉపయోగిశీచుకుని రైతులు అధునాతన విధానాలను, పనిముట్లను కొనుగోలు చేసుకుని వృద్ధిపథంలో సాగాలని కోరారు. పంటలకు మద్దతు ధరల విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోశీదని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. వ్యవసాయ, రెవిన్యూ, హార్టికల్చర్ అన్ని విభాగాల అధికారులు గ్రామాల్లో ఉండి రైతులకు అండగా నిలవాలని మంత్రి ఆదేశించారు. పుల్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును వచ్చే జూన్లో పూర్తిచేస్తామని మంత్రి చెప్పారు. చింతలపూడి పనులు వేగంగా జరుగుతున్నాయని, రైతులతో పాటు, ప్రజలంతా సాగునీటి ప్రాజెక్టుల పనులు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించాలని కోరారు. ఆంధ్రుల దశాబ్దాల కల పోలవరం త్వరలోనే సాకారం కాబోతోంది, 23లక్షల క్యూబిక్ మీటర్లకు గాను ఇప్పటికే 6 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పని పూర్తి చేశామని మంత్రి తెలిపారు. పదేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ముగ్గురు ముఖ్యమంత్రులు చేయలేని భూసేకరణ పరిహారం చెల్లింపు కార్యక్రమాలను పూర్తి చేస్తూ ముందుకు వెళుతున్నామని, ఈ సంవత్సరంలోనే గ్రావిటీ ద్వారా నీరిస్తామని మంత్రి చెప్పారు.

దాదాపు 14 సంవత్సరాల తర్వాత మైలవరం చెరువుకి నీళ్లొచ్చాయని ఇది పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను తరలించడంవల్లే సాధ్యమైనదని, కానీ ప్రతిపక్ష నేత మాత్రం బాద్యతారహితంగా మాట్లాడటమేగాక, కుట్రలు, కుతంత్రాలతో కోర్టుల్లో కేసులు వేయించి ప్రాజెక్టులు ముందుకెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాడని మంత్రి ఉమ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆధునిక పద్ధతులను ఉపయోగించి అధిక దిగుబడులు సాధించిన ఉత్తమ రైతులకు మంత్రి ఈ సందర్బగా ప్రశంసా పత్రాలు అందించి సత్కరించారు.

వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ), మైలవరం బ్లాక్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అనేకమంది రైతులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 5 లక్షల పరిహారం



విశాఖపటం : గత నాలుగు రోజులుగా రాష్ట్రంలో కురస్తున్న వర్షాలు, పిడుగుపాటులకు కొన్నిచోట్ల ఆస్తి నష్టంతోపాటు ప్రాణనష్టం కూడా జరుగుతోంది. మంగళవారం విశాఖనగరం జాలరిపేటకు చెందిన జాలరులు సముద్ర మార్గంగుండా వేటకు వెళ్లారు. వాతావరణ సమాచారం ముందస్తుగా తెలియకపోవడంతో వీరంతా సముద్రంలో చికుకున్నారు. అకాలంగా కురుస్తున్న వర్షాలు, పిడుగులకు మృత్యువాతపడ్డారని స్థానికులు నిర్థారించుకున్నారు. అయితే మంగళవారం గల్లంతయిన ముగ్గురు జాలర్లలో చింతపల్లి పోలారావు మృతదేహం బుధవారం ఒడ్డుకు చేరడంతో విషయం తెలుసుకున్న ప్రభుత్వ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు చొరవతో టీడిపి నాయకుడు బయిరెడ్డి పోతన రెడ్డి దగ్గరుండి గరువారం అంత్యక్రియలు నిర్వహించారు. మిగిలిన జాలర్ల ఆచూకీ తెలియలేదు. మృతుని కుటుంబాన్ని ఆదుకునేందుకు ఎమ్మెల్యే రామకృష్ణబాబు స్పందిస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 5 లక్షలు మంజూరు చేయగా, ప్రస్తుత సహాయం కింద రూ. 5 వేలను అందించారు. మిగిలిన మొత్తాన్ని మృతుని కుటుంబానికి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒలిశెట్టి గురునాధ్, జాలరిపేట గ్రామ పెద్ద తెడ్డు పరసయ్య , జివిఎంసి పిడిఓ పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.

# కవి సమయం

## తెలుగు భాష

ప్రేమ చూపు మాటలతో తెలుగు భాష
తెనుగు పదాలల్లికతో చనువులాట
తేట తెలుగు కదలికలు నదములుగ
తెలుగువారి నోట పదములు బాగ.
ప్రతి యింట వారు ఆరాధన తెలుగు తల్లిని
ప్రతి ఊరువారు భాషించే తెలుగు భాషని
రాత - మాట- పాటలు తెలుగు కళలుగ
తోరణాలు తోవలు - తెలుగు ముంగిట.
శ్రీ కృష్ణ దేవరాయ తెలుగు సేవ
మొల్లరాతలో తెలుగు మధురం
భావకవిత స్వరాలు దేవులపల్లి
తెలుగుపాట తీపిదనం సి.నా.రె.
కూడికతో అక్షరాలు కుమ్మరించి
కలంపట్టి చేతితో అక్షరపట్టి
రాతిని మలిచి ప్రాణం పోసే
అమరశిల్పి జక్కన చార్య.
అచ్చ తెలుగు రూపకాలు
రంగుల తైలం
కుంచునుండి జారాడె బొమ్మల రూపం

రచన: మజ్జి శ్యామసుందరరావు
సెల్ : 9290839512

# పంచాంగం


మాసం : ఛైత్ర ; తిథి: చవితి ఉ.9.33; మూల రా.9.15; రా.వ.7.30ల 9.15.

శుక్రవారం 04-05-2018

a **మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. b **వృషభం** : పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. c **మిథునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. d **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. e **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. f**కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించి నంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. g **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. h **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులతో సంప్రదింపుల ు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరిస్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. j **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. k **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. L **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి.

# సంపదలను ప్రసాదించే శివుడు

సంకీర్తన



జీవితాన్ని ఆర్థిక పరిస్థితి ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అన్ని ఆనందాలు .. సంతోషాలు ఆర్థిక పరిస్థితితో ముడిపడి లేకపోయినా, అది చూపించే ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అవసరాలు .. ఆపదల బారినుంచి బయట పడటానికి ఆర్థిక పరిస్థితి బాగా ఉండవలసిందే. అలాంటి పరిస్థితుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రతి ఒక్కరూ సంపదలను కూడా భగవంతుడిని కోరుతుంటారు.

ఇలా సంపదలను పొందాలనుకున్నవాళ్లు, పరమశివుడిని పూజించడం వలన ఫలితం ఉంటుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. సోమవారం పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు. ఈ రోజున స్వామివారిని మారేడు దళాలతోను .. శంఖు పుష్పాలతోను పూజించడం వలన, సంపదలు చేకూరుతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. అందువలన ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలనుకునేవాళ్లు, సదాశివుడిని ఈ రీతిగా పూజించి ఆయన అనుగ్రహాన్ని పొందవచ్చు.

## ఆపదలు తొలగించే అమ్మవారు

శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ రూపంలో వున్నా .. ఏ పేరుతో కొలవబడుతూ వున్నా అమ్మ ప్రేమతో అనుగ్రహిస్తూనే ఉంటుంది. అందువల్లనే అమ్మవారి ఆలయాలు ఎక్కడ వున్నా భక్తులతో నిత్యం సందడిగా కనిపిస్తూనే ఉంటాయి. అమ్మవారిని పూజించడం వలన సౌభాగ్యం నిలుస్తుందని .. సంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

ఇక అమ్మవారు ఆవిర్భవించిన 'అష్టమి' తిథి రోజున ఆ తల్లిని పూజించడం మరింత మంచిదని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. అష్టమి రోజున అమ్మవారిని పూజించడం వలన .. పారాయణం చేయడం వలన .. ఆ రోజున 8 రకాల వంటకాలు నైవేద్యంగా సమర్పించడం వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ముఖ్యంగా అనారోగ్యాలు .. ఆపదలు దరిచేరవు. జీవితాన్ని అనారోగ్యాలు .. ఆపదలు అతలాకుతలం చేస్తుంటాయి. అందువలన అలాంటి గండాల బారిన పడకుండా అష్టమి రోజున అమ్మవారిని ఆరాధిస్తూ ఉండాలి.

